మనిషి ఎప్పుడు ఖాళీగా
ఉండకూడదు.. ఉంటే పనికిరాని
ఆలోచనలు వచ్చి అజ్ఞానిగా

మారిపోతారు.
స్వామి వివేకానంద

Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 190 | బుధవారం 31 డిసెంబర్ 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## ఉత్తరాఖండ్‌లో బస్సు ప్రమాదం

# ఏడుగురి మృతి

**అల్మోరా – సూర్య వాస్తవం, డిసెంబర్ 30:**



ఉత్తరాఖండ్‌లో ఒక బస్సు లోయలోపడిన ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. 12 మంది గాయపడ్డారు. మంగళవారం ఉదయం 9 గంటలకు అల్మోరా నుంచి నైనిటాల్ జిల్లాలోని రామ్‌నగర్‌కు బయలుదేరి ఒక ప్రయివేటు బస్సు కొద్ది సేపటికే ప్రమాదానికి గురయింది. అల్మోరా శివారుల్లోని 200 మీటర్ల లోతుగా ఉన్న లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరొకరు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందారు.

- మిగతా 2లో..

## మద్రాసు వర్శిటీ

# సవరణ బిల్లు వెనక్కి

**- తమిళనాడు అసెంబ్లీకి తిప్పిపంపిన రాష్ట్రపతి ముర్ము**

**న్యూఢిల్లీ – సూర్య వాస్తవం, డిసెంబర్ 30:**



మద్రాసు యూనివర్శిటీకి వైస్ ఛాన్సలర్‌ను నియమించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలనే సవరణ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెనక్కి తిప్పి పంపించారు. 168ఏళ్ళ చరిత్ర ఉన్న ఈ యూనివర్శిటీపై తమ హక్కుల కోసం ఉద్దేశించిన ఈ బిల్లును 2022 ఏప్రిల్‌లో తమిళనాడు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించి అనంతరం రాష్ట్రపతి ఆమోదం నిమిత్తం పంపింది. గత రెండేళ్ళుగా

- మిగతా 2లో..



## విబి-జిరామ్‌జి చట్టాన్ని రద్దు చేయాలి

**ప్రధాని మోడీకి కర్ణాటక ముఖ్యమంత్రి లేఖ**

**బెంగళూరు – సూర్య వాస్తవం, డిసెంబర్ 30:**

ఉపాధి హామీ చట్టం స్థానంలో ప్రవేశపెట్టిన విబి-జిరామ్‌జి చట్టాన్ని రద్దు చేయాలని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు. కొత్త చట్టం ఉపాధి హక్కులను హరించి వేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చట్టాన్ని నిలిపివేయాలని కోరుతూ మంగళవారం ప్రధాని మోడీకి లేఖ రాశారు. కొత్త చట్టం ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరుస్తుందని,

- మిగతా 2లో..

## క్యూర్‌ను క్యూట్‌గా

# డెవలప్‌చేయండి

- అందుకు ప్రణాళికలు సిద్ధం చేయండి
- గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలి
- ధ్రువపత్రాల జారీకి టెక్నాలజీని వాడండి
- పారిశుధ్యానికి తొలి ప్రాధాన్యత
- పనుల పురోగతిపై ప్రతినెలా స్వయంగా సమీక్షిస్తా
- పురపాలకశాఖ సమీక్షా సమావేశంలో అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం



**హైదరాబాద్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 30**

ప్రభుత్వ ఉద్యోగులందరూ ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. వచ్చే ఐదేండ్లకు యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని తెలిపారు. కలిసికట్టుగా పని చేస్తేనే నగర భవిష్యత్తు మారుతుందని వ్యాఖ్యానించారు. మంగళ వారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ ఉన్నతాధికారులు, కొత్త కమిషనర్లతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని విభాగాలు గుడ్ గవర్నెన్స్ నుంచి స్మార్ట్ గవర్నెన్స్‌కు మారాలని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్‌ఆర్) పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) ఏరియాను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి

- మిగతా 2లో..



## పొదిలి ఘటనపై విచారణకు సీఎం ఆదేశం

**అమరావతి– సూర్య వాస్తవం, డిసెంబర్ 30**

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలో స్థానిక వ్యాపారి అవినాష్‌కు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణపై సిఎం చంద్రబాబు మంగళవారం విచారణకు ఆదేశించారు. ఇందుకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిజిపికి సూచించారు. స్థానిక వ్యాపారులపై ఎస్‌ఐ వేమన అకారణంగా దాడి చేశారనే వ్యాపారుల ఆరోపణపై విచారణ జరపాలన్నారు. క్రిస్మస్ పండగ సందర్భంగా రోడ్లపై రద్దీ కారణంగా ట్రాఫిక్ క్లియర్ చేసే క్రమంలో వీరిద్దరి మధ్య ఘర్షణ జరిగింది. తమపై ఎస్‌ఐ లాఠీతో దాడి చేశారని వ్యాపారి కుటుంబ సభ్యులు

- మిగతా 2లో..



## 'పినాక' విజయవంతం

**రాకెట్‌ను పరీక్షించిన డిఆర్‌డిఓ**

2లో


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# రెండోదశ పూలింగుకు ఏర్పాట్లు

**- ఏడు గ్రామాల్లో తొమ్మిది యూనిట్లు**

**అమరావతి – సూర్య వాస్తవం, డిసెంబర్ 30**

రాజధాని అమరావతిలో రెండోదశ ల్యాండ్ పూలింగు కోసం ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అన్ని గ్రామాల్లో కార్యాలయ భవనాలను గుర్తించింది. గతంలో అనుభవం ఉన్న తొమ్మిది మంది కంప్యూటర్ ఆపరేటర్లను కూడా అన్ని గ్రామాలకూ కేటాయించింది. ఏడు గ్రామాల్లో తొమ్మిది యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిసింది. మూడో తేదీన నోటిఫికేషన్ ఇస్తే వెంటనే భూములిచ్చేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం కోసం డిప్యూటీ కలెక్టర్లను నియమిస్తున్నారు. ఇప్పటికే నియామక ప్రక్రియ పూర్తయినా ఒకటీ అరా అభ్యంతరాలున్న నేపథ్యంలో వాటిని



పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం కూడా మంగళవారం తగు సూచనలు చేసినట్లు సమాచారం. నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిబ్బంది కార్యకలాపాలు వంటి అంశాలపై సూచనలిచ్చారు. ప్రతి కార్యాలయంలో ఒక స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్ ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించిన ఫర్నీచర్‌ను కూడా మంగళవారం గ్రామాల్లో యూనిట్ కార్యాలయాలకు తరలించారు. నోటిఫికేషన్ అనంతరం దరఖాస్తులు తీసుకోవడం, వాటిని పాత రికార్డులతో సరిపోల్చడం వంటి పనులు నిర్వహించనున్నారు. ప్రతి దరఖాస్తుకూ సంబంధించిన

- మిగతా 2లో..




## గ్రూప్-2 రిజర్వేషన్లపై పిటిషన్లు కొట్టివేసిన ఏపీ హైకోర్టు...

- నియామకాలకు లైన్ క్లియర్
- ఏపీ గ్రూప్-2 అభ్యర్థులకు భారీ ఊరట
- గ్రూప్-2 రిజర్వేషన్లపై హైకోర్టు కీలక తీర్పు
- రోస్టర్ పాయింట్లపై దాఖలైన అన్ని పిటిషన్లను తోసిపుచ్చిన ధర్మాసనం
- లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులకు లభించిన భారీ ఊరట

2లో

### ఉత్తరాఖండ్‌లో బస్సు ప్రమాదం
# ఏడుగురి మృతి

(మొదటిపేజీ తరువాయి)

ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే ఉత్తరాఖండ్ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డీఆర్ఎఫ్) బృందాలు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. తీవ్రంగా గాయపడినవారిలో ముగ్గుర్ని ఎయిమ్స్ రిషికేశ్‌కు తరలించారు. మరో ముగ్గుర్ని రామ్‌నగర్‌కు పంపారు. మిగిలిన వారికి భికియాసైన్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదం గురించి మీడియాకు ఎస్పీ దేవేందర్ పించా మీడియాకు వివరిస్తూ రోడ్డుపై ఒక మలుపు వద్ద రహదారికి 200 మీటర్ల దిగువన ఉన్న లోయలో బస్సు పడిపోయిందని తెలిపారు. డ్రైవర్ మలుపు నుంచి బస్సును పక్కకు తిప్పలేకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నట్టు తెలిపారు. దీనిపై విచారణ కోసం అధికారుల్ని ఆదేశించినట్టు చెప్పారు.

### మద్రాసు వర్శిటీ
# సవరణ బిల్లు వెనక్కి

(మొదటిపేజీ తరువాయి)

వైస్ ఛాన్సలర్ లేకుండానే ఈ వర్శిటీ కార్యకలాపాలు సాగుతున్నాయి. వైస్ ఛాన్సరల్ నియామకం, తొలగింపు అధికారాలు గవర్నర్ నుండి రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించడం ద్వారా మద్రాసు యూనివర్శిటీ చట్టాన్ని సవరించాలని బిల్లు కోరుతోంది. చట్టంలో ఛాన్సలర్ అని వున్న చోట ప్రభుత్వం అని మార్చాలని కోరుతోంది. అయితే నిబంధనలకు విరుద్ధంగా వుందనే పేరుతో రాష్ట్రపతి పరిశీలన కోసం పంపాల్సిన బిల్లును తన వద్దే గవర్నర్ ఆర్.ఎన్.రవి అట్టిపెట్టుకున్నారు. ఈ బిల్లును పున:పరిశీలించాల్సిందిగా ఇటీవలే రాష్ట్రపతి బిల్లును అసెంబ్లీకి తిప్పి పంపారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో ప్రతిపాదిత బిల్లును చర్చించాల్సి వుందని సంబంధిత అధికారులు తెలిపారు. రెగ్యులర్ విసిలు లేకపోవడంతో 22వర్శిటీల్లో 14 వర్శిటీలు కన్వీనర్ కమిటీల ఆధ్వర్యంలో పనిచేస్తున్నాయి. వాటిలో మద్రాసు యూనివర్శిటీ కూడా ఒకటి.

### విబి-జిరామ్‌జి చట్టాన్ని
# రద్దు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

సహకార సమాఖ్య విధానాన్ని దెబ్బతీస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ కుటుంబాలకు కీలకమైన జీవనోపాధి భద్రతా వలయంగా పనిచేసిన డిమాండ్ -ఆధారిత, హక్కుల-ఆధారిత అర్హతను కొత్త చట్టం నిర్వీర్యం చేస్తుందని అన్నారు. విబి-జిరామ్‌జి చట్టం ఉపాధి మామీ చట్టం ఉద్దేశాన్ని దెబ్బతీస్తుందని లేఖలో పేర్కొన్నారు.

### 'పినాక' విజయవంతం
# రాకెట్‌ను పరీక్షించిన డిఆర్‌డిఓ

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, డిసెంబర్ 30:**

ఒరిస్సాలోని చాందీపూర్‌లో ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటిఆర్) వద్ద పినాక దీర్ఘశ్రేణి గైడెడ్ రాకెట్ (ఎల్ఆర్‌జిఆర్-120) తొలి పరీక్షని డిఆర్‌డిఓ విజయవంతంగా నిర్వహించింది. 120 కిలోమీటర్ల దూరంలో గల లక్ష్యాలను ఛేదించగల ఈ ప్రయోగం విజయవంతమైన రోజునే భారత సైన్యంలోకి తీసుకోవడానికి ఆమోదముద్ర కూడా లభించింది. సోమవారం మధ్యాహ్నం సమావేశమైన రక్షణ సేకరణ మండలి (డిఎసి) ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. పరీక్ష సందర్భంగా రాకెట్‌ను గరిష్ట రేంజ్‌లో 120 కిలోమీటర్ల దూరానికి ప్రయోగించారు. ప్రణాళిక ప్రకారం రూపొందించిన అన్ని విన్యాసాలను విజయవంతంగా పూర్తి చేసిన డిఆర్‌డిఓను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. సైన్యంలోకి దీర్ఘశ్రేణి గైడెడ్ రాకెట్లను విజయవంతంగా మోహరించడం వల్ల సాయుధ బలగాల సామర్థ్యాలు గణనీయంగా పెరుగుతాయని పేర్కొన్నారు. డిఆర్‌డిఓ కార్యదర్శి సమీర్ వి.కామత్ ఈ పరీక్షను తిలకించారు. అన్ని లక్ష్యాలను విజయవంతంగా నెరవేర్చిన సిబ్బందిని అభినందించారు.

# రెండోదశ పూలింగుకు ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

సర్వే నెంబర్లను జిఐఎస్ మ్యాపులో ఉన్న సర్వే నెంబర్లు, ఫీల్డ్ సర్వే నెంబర్లు సరిపోల్చనున్నారు. వాటన్నిటినీ నిర్ధారించాల్సిన బాధ్యతను అధికారులు నిర్వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ల్యాండ్ పూలింగులో వచ్చిన అప్లికేషన్లలో ఉన్న విస్తీర్ణం, అడంగల్‌లో ఉన్న విస్తీర్ణం ఒకటా కాదా అనేది ధ్రువీకరించిన అనంతరం 9.22 ప్రకటన చేయనున్నారు. గతంలో అన్నీ పూర్తయిన తరువాత సర్వే చేయడంతో కొంత ఇబ్బందులొచ్చాయి. ఈసారి ముందుగానే సర్వే కూడా పూర్తి చేయాలని అనుకున్నట్లు తెలిసింది. దీనిపై ఇంతకుముందు చేసిన అనుభవం ఉండటంతో ఈసారి ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ఉండేలా చూస్తున్నారు. దరఖాస్తులు తీసుకున్న తరువాత వాటిని సర్వేచేసి ఎప్పటికప్పుడు నివేదికలు తయారు చేయనున్నారు. 9.3 దరఖాస్తులు, 9.14 అగ్రిమెంటు ఫారాలను తీసుకోవాలని నిర్ణయించారు. 9.3 తీసుకునే సమయంలో అందరికీ రసీదులు ఇవ్వాలా లేక 9.14 చేసుకున్న తరువాత ఇవ్వాలా అనే అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. వీటితోపాటు పూలింగుకు భూములిచ్చిన రైతుల బ్యాంకు అకౌంట్లు.. ఆధార్ లింకు అంశాలను తనిఖీ చేయాలని నిర్ణయించారు. గతంలో జరిగిన పొరపాట్లు వల్ల చాలా వరకూ పదేపదే తనిఖీలు చేయాల్సి వచ్చిందని, ప్రస్తుతం జరగబోయే పూలింగులో ఇటువంటి ఇబ్బందులేవీ తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యతను ఎస్‌డిసిలకు అప్పగించారు. రెండోదశ పూలింగులో పెదపరిమి రెవెన్యూలో రెండు, వడ్డమాను, వైకుంఠపురం, హరిశ్చంద్రాపురం, పెదమద్దూరు, చావపాడు, యండ్రాయి, కర్లపూడి-లేమల్లెలో మొత్తం తొమ్మిది యూనిట్లు ఏర్పాటు చేయనున్నారు.

## పొదిలి ఘటనపై విచారణకు సీఎం ఆదేశం

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపించారు. ఇందుకు సంబంధించి సబ్ ఇన్‌స్పెక్టర్‌కు ముందుగా చార్జి మెమో ఇచ్చి వివరణ తీసుకున్నామని, ప్రాథమిక నివేదిక అనంతరం ఎస్‌ఐ వేమను విఆర్‌కు పంపినట్లు డిజిపి వివరించారు. సాధారణ ప్రజల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సిఎం సూచించారు. వ్యాపారుల గౌరవానికి భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### క్యూర్‌ను క్యూట్‌గా
# డెవలప్‌చేయండి

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని ఆయన ఆదేశించారు.

హైదరాబాద్ మహానగరాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు పూర్తిస్థాయి ప్రక్షాళన చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం తెలిపారు. రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకునేందుకు ఇటీవల గ్లోబల్ సమ్మిట్ వేదికగా 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్' డాక్యుమెంట్‌ను విడుదల చేసినట్టు గుర్తు చేశారు. అందులో భాగంగా ఓఆర్ఆర్ లోపల ఉన్న క్యూర్ ఏరియాను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఆ పరిధిలోని సిటీని 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 వార్డులుగా ఇప్పటికే పునర్ వ్యవస్థీకరించామని గుర్తు చేశారు. స్థానిక పరిపాలనను పట్టా లెక్కించాలనేదే తమ ఆలోచన అని ఆయన తెలిపారు. కోర్ అర్బన్ రీజియన్‌ను ప్రక్షాళన చేయాలనుకుంటున్నామని చెప్పారు. హైదరాబాద్ నగరంలో అత్యంత సంక్లిష్టమైన చెత్త నిర్వహణకు సంబంధించిన సమస్యను సమర్థవంతంగా అధిగమించాలని సూచించారు. సిటీలో కాలుష్య నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా సిటీలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని ఆదేశించారు. చెరువులు, నాలాలను ఆక్రమణల నుంచి కాపాడుకోవాలని సూచించారు. క్యూఆర్ పరిధిలో డీజిల్ బస్సులు, ఆటోల స్థానంలో ఈవీ బస్సులు, ఆటోలను తీసుకొస్తామని చెప్పారు. జోనల్ కమిషనర్లు ప్రతీ రోజు ఫీల్డ్‌లో ఉండాల్సిందేననీ, జోన్ల వారీగా సంబంధిత సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత వారిదేనని స్పష్టం చేశారు. చెరువులు, నాలాలు, చెత్త డంపింగ్ ఏరియాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నెలకు మూడు రోజులు శానిటేషన్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలనీ, రోడ్లపై ఎక్కడా చెత్త, గుంతలు కనిపించకుండా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు.

**నెలకోసారి స్వయంగా సమీక్ష**

క్యూర్ పరిధిలోని హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్యూర్ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలకు అందుబాటులో ఉన్న స్థలాన్ని కేటాయించి భవనాలు నిర్మించాలని కోరారు. అద్దె భవనాల నుంచి సొంత భవనాలకు కార్యాలయాలను తరలించాలని చెప్పారు. క్యూర్ పరిధిలోని 12 జోన్లలో చెరువులు, కుంటలు, నాలాలను పూర్తిగా మ్యాపింగ్ చేయాలని సూచించారు. ఆక్రమణలను తొలగించి వర్షాకాలంలో వరదలతో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పెద్ద చెరువులను గుర్తించి వాటిని పునరుద్ధరించి యాక్టివిటీ జోన్స్‌గా అభివృద్ధి చేయాలని సూచించారు. జనవరి నుంచి ప్రతి ఒక్కరూ ఫీల్డ్‌లో ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. నెలకోసారి స్వయంగా జోనల్ కమిషనర్లతో తాను సమీక్ష నిర్వహిస్తానని ఆయన తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శేషాద్రి, సెక్రెటరీ మాణిక్‌రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హెచ్ఎండబ్ల్యూఎస్ ఎమ్‌డీ అశోక్ రెడ్డి, హెచ్ఎమ్‌డీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎఫ్‌సీడీఏ కమిషనర్ శశాంక, హైడ్రా కమిషనర్ రంగనాథ్, జోనల్ కమిషనర్లు పాల్గొన్నారు.

**టెక్నాలజీని వాడుకోవాలి**

కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలను అందించే దిశగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. జనన, మరణ ధ్రువీకరణ, ట్రేడ్ లైసెన్సులు, ఇతర ధ్రువ పత్రాల జారీకి టెక్నాలజీని ఉపయోగించుకోవాలని తెలిపారు. తద్వారా ప్రజలకు పారదర్శక సేవలు అందించాలని తెలిపారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్లు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్లతో కమ్యూనికేషన్ ఉండేలా చూసుకోవాలని అన్నారు. సుపరిపాలనతో పాటు స్మార్ట్ గవర్నెన్స్ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. హైడ్రా, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ విభాగాలు నాలాల పూడిక తీత పనులు జనవరి నుంచి మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. క్యూర్ ఏరియాలో విభాగాల అధికారులను స్పెషల్ సీఎస్ సమన్వయం చేసుకుంటారని తెలిపారు. దోమల నివారణ, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, ప్రతీ పది రోజులకోసారి గార్బేజ్ క్లియరెన్స్ డ్రైవ్ నిర్వహించాలని జోనల్ కమిషనర్లకు సీఎం సూచించారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు

**- ఎంపీ అవినాష్ రెడ్డి ప్రత్యేక పూజలు**

**బండలాగుడు పోటీలు ప్రారంభించిన ఎంపీ**



**పులివెందుల- సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని ఉలిమెల్ల గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్వాహకుల ఆహ్వానం మేరకు కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు, అనంతరం ఎద్దుల పోటీల కార్యక్రమంలో పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహముతో ప్రతి ఒక్కరికి ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలుపుతూ, అంతేకాకుండా ప్రతి ఒక్కరికి 2026 నూతన సంవత్సరం సకల శుభాలు కలగాలని ప్రతి ఇంటిలో సుఖశాంతులు వేద జిల్లాలని కోరుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ నూర్ భాషా సంఘం అధ్యక్షుడు ఓ రసూల్ కోఆప్షన్ చంద్రమౌళి ఉలిమెల్ల గ్రామస్తులు ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.





### గ్రూప్-2 రిజర్వేషన్లపై
# పిటిషన్లు కొట్టివేసిన ఏపీ హైకోర్టు...

**- నియామకాలకు లైన్ క్లియర్**
**- ఏపీ గ్రూప్-2 అభ్యర్థులకు భారీ ఊరట**
**- గ్రూప్-2 రిజర్వేషన్లపై హైకోర్టు కీలక తీర్పు**
**- రోస్టర్ పాయింట్లపై దాఖలైన అన్ని పిటిషన్లను తోసిపుచ్చిన ధర్మాసనం**
**- లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులకు లభించిన భారీ ఊరట**

**అమరావతి - సూర్య వాస్తవం, డిసెంబర్ 30**

ఆంధ్రప్రదేశ్ గ్రూప్-2 అభ్యర్థులకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గ్రూప్-2 నియామకాల్లో రిజర్వేషన్ రోస్టర్ పాయింట్లను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లన్నింటినీ ఏపీ హైకోర్టు కొట్టివేసింది. మంగళవారం వెలువడిన ఈ తీర్పుతో గత కొంతకాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. ఈ నిర్ణయం లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపశమనం కలిగించింది.

2023లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) జారీ చేసిన గ్రూప్-2 నోటిఫికేషన్‌పై పలువురు అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రధానంగా మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికులు (ఎక్స్-సర్వీస్‌మెన్), క్రీడాకారులకు కేటాయించిన ప్రత్యేక రిజర్వేషన్ పాయింట్లు నిబంధనల ప్రకారం లేవని పిటిషనర్లు ఆరోపించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ రోస్టర్‌ను సరిచేసి, పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసి కొత్తది జారీ చేయాలని కోరారు. దీనిపై సమగ్ర విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. పిటిషనర్ల వాదనలను తోసిపుచ్చుతూ తీర్పు వెలువరించింది. అన్ని పిటిషన్లను కొట్టివేయడంతో నియామక ప్రక్రియకు మార్గం సుగమమైంది. ఇప్పటికే గ్రూప్-2 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు పూర్తయిన నేపథ్యంలో, ఈ తీర్పు అభ్యర్థుల్లో కొత్త ఆశలు రేకెత్తించింది. రోస్టర్ పాయింట్ల వివాదంతో నియామకాలు ఎక్కడ ఆగిపోతాయోనని ఆందోళన చెందుతున్న అభ్యర్థులకు ఈ తీర్పు ఊరటనిచ్చింది. న్యాయపరమైన చిక్కులు తొలగిపోవడంతో ఏపీపీఎస్సీ తదుపరి నియామక ప్రక్రియను వేగవంతం చేసే అవకాశం ఉంది.

### కోదండ రామస్వామి ఆలయంలో
# ముక్కోటి ఏకాదశి వేడుకలు

**- భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం**



**పులివెందుల-సూర్య వాస్తవం, డిసెంబర్ 30 :**పులివెందుల పట్టణంలోని నగిరిగుట్ట శ్రీశ్రీశ్రీ కోదండరామస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి నీ పురస్కరించుకొని ఉత్తర ద్వారా దర్శనాన్ని భక్తులకు మంగళవారం కలిగించారు. ఉత్తర ద్వార దర్శనంకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాతల సహకారంతో ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు అధిక సంకెల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ మాట్లాడుతూ ప్రతాప్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, చెన్నారెడ్డి, లు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని భక్తులకు ఈ సంవత్సరం దర్శనాన్ని కలిగించడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు ఉత్తర ద్వార దర్శనాన్ని కలిగిస్తామన్నారు.

# సంపాదకీయం

## కమ్యూనిస్టులు, కాంగ్రెస్‌ల కయ్యాలు...

బెంగళూరు శివారు ప్రాంతమైన యలహంకలో ఇటీవల జరిగిన ఇళ్ల కూల్చివేత ఘటన ఇప్పుడు రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ చిచ్చును రేపింది. కర్నాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేరళ ముఖ్యమంత్రి, సీపీఎం సీనియర్ నేత పినరయి విజయన్ చేసిన ఘాటు వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో చర్చనీయాంశమయ్యాయి. ఒక పక్క ఇండియా కూటమిలో మిత్ర పక్షాలుగా ఉన్నప్పటికీ, ఈ రెండు పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. అసలు యలహంకలో ఏం జరిగింది? కేరళ సీఎం ఈ అంశాన్ని ఎందుకు హైలైట్ చేస్తున్నారు? ఇది కేవలం మానవతా దృక్పథంతో చేసిన వ్యాఖ్యలేనా లేక రాబోయే కేరళ ఎన్నికల కోసం వేస్తున్న రాజకీయ ఎత్తుగడా? అన్న కోణంలో అనేక ఊహాగానాలు సాగుతున్నాయి. బెంగళూరు నగర శివారులోని యలహంక పరిధిలో ఉన్న ఓ కాలనీలో దాదాపు 300 నుంచి 400 ఇళ్లను కర్నాటక అధికారులు ఈ నెల 20న నేలమట్టం చేశారు. ఇక్కడ నివసిస్తున్న వారిలో అత్యధికులు నిరుపేద ముస్లింలు. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే, బుల్డోజర్లతో తమ ఇళ్లను కూల్చేశారని బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. అయితే, ఆక్రమణల తొలగింపు పేరుతోనే ఈ చర్యలు తీసుకున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ, ఒకేసారి వందల ఇళ్లను కూల్చివేయడం, బాధితులకు ప్రత్యామ్నాయం చూపించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. గతంలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బుల్డోజర్ న్యాయం పేరుతో జరిగిన కూల్చివేతలను కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. కానీ, ఇప్పుడు సొంత పాలనలో ఉన్న కర్నాటకలో అదే తరహా ఘటన జరగడం కాంగ్రెస్ కు ఇబ్బందికరంగా మారింది. ఈ ఘటనపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ వెంటనే స్పందించారు. కర్నాటక ప్రభుత్వం తీరును తప్పుబడుతూ, కాంగ్రెస్ పార్టీ కూడా సంఘ్ పరివార్ బాటలోనే నడుస్తోందని తీవ్ర విమర్శలు చేశారు. "ముస్లింల ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం బీజేపీ విధానం అయితే, కాంగ్రెస్ కూడా అదే సంస్కృతిని అనుసరిస్తోంది" అని ఆయన ఆరోపించారు. లౌకికవాదం గురించి మాట్లాడే కాంగ్రెస్, చేతల్లో మాత్రం హిందుత్వ ఎజెండాను అమలు చేస్తోందనేది పినరయి ప్రధాన ఆరోపణ. దీనికి కర్నాటక ప్రభుత్వం కూడా అంతే దీటుగా బదులిచ్చింది. కేరళ సీఎం తమ రాష్ట్ర వ్యవహారాల్లో జోక్యం చేసుకోవద్దని, బాధితులకు తాము అండగా ఉంటామని, ఇళ్లు కట్టిస్తామని కర్నాటక మంత్రులు కౌంటర్ ఇచ్చారు. పినరయి విజయన్ వ్యాఖ్యలను కేవలం పొరుగు రాష్ట్రంలో జరిగిన అన్యాయంపై స్పందనగా మాత్రమే చూడలేమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దీని వెనుక బలమైన రాజకీయ కారణాలు, రాబోయే కేరళ అసెంబ్లీ ఎన్నికల వ్యూహాలు దాగి ఉన్నాయని చెప్తున్నారు. జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో కాంగ్రెస్, సీపీఎం కలిసే ఉన్నా, కేరళలో మాత్రం ఈ రెండు పార్టీలే ప్రధాన ప్రత్యర్థులు. అక్కడ బీజేపీ ప్రభావం తక్కువ కాబట్టి, అధికారం ఎప్పుడూ ఎల్డీఎఫ్ (లెఫ్ట్) లేదా యూడీఎఫ్ (కాంగ్రెస్) చేతుల్లోనే మారుతుంటుంది. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ను దెబ్బకొట్టాలంటే, ఆ పార్టీని సాఫ్ట్ హిందుత్వ పార్టీగా ముద్ర వేయడం కమ్యూనిస్టులకు అవసరం. కేరళ రాజకీయాల్లో ముస్లిం ఓటు బ్యాంక్ చాలా కీలకం. సంప్రదాయబద్ధంగా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ద్వారా ముస్లిం ఓట్లు కాంగ్రెస్ కూటమి వైపు ఉంటాయి. ఆ ఓటు బ్యాంకును చీల్చడమే పినరయి లక్ష్యం. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల ఇళ్లు కూల్చేస్తోందని చెప్పడం ద్వారా, కేరళలోని ముస్లింలకు కాంగ్రెస్ ను నమ్మవద్దనే సంకేతాన్ని పంపాలని ఎల్డీఎఫ్ భావిస్తోంది. దేశవ్యాప్తంగా బీజేపీకి కాంగ్రెస్ సరైన ప్రత్యామ్నాయం కాదని, ఆ పార్టీ కూడా బీజేపీ సిద్ధాంతాలనే పరోక్షంగా అమలు చేస్తోందని చెప్పడం ద్వారా, కమ్యూనిస్టులు తమ భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. యలహంక ఘటన వారికి ఒక అద్భుతమైన రాజకీయ ఆయుధంగా దొరికింది. ఈ పరిణామం జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలోని డొల్లతనాన్ని కూడా బయటపెడుతోంది. ఢిల్లీలో చేతులు కలిపే నేతలు, రాష్ట్రాల స్థాయిలో మాత్రం ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటున్నారు. వాయనాడ్ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీకి సీపీఎం మద్దతు ఇవ్వకపోవడం, ఇప్పుడు పినరయి విమర్శలు.. ఇవన్నీ భవిష్యత్తులో కూటమి ఐక్యతపై సందేహాలను లేవనెత్తుతున్నాయి. మొత్తానికి, బెంగళూరులో జరిగిన ఒక స్థానిక పాలనాపరమైన తప్పిదం, పక్క రాష్ట్రమైన కేరళలో అతిపెద్ద రాజకీయ అస్త్రంగా మారింది. కర్నాటక ప్రభుత్వం బాధితులకు న్యాయం చేసి, ఇళ్లు కట్టిస్తామని నష్ట నివారణ చర్యలు చేపట్టినప్పటికీ, పినరయి విజయన్ లేవనెత్తిన కాంగ్రెస్, సంఘ్ పరివార్ ఒక్కటే అనే నినాదం కేరళ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఇరకాటంలో పెట్టే అవకాశాలు మెండుగా ఉన్నాయి. బుల్డోజర్ రాజకీయాలు కేవలం ఇళ్లను కూల్చడమే కాదు, రెండు మిత్రపక్షాల మధ్య సంబంధాలను కూడా కూల్చేస్తున్నాయి అనడంలో సందేహం లేదు

# వైసీపీకి ప్రాణసంకటంగా పీపీపీ

**విజయవాడ - సూర్య వాస్తవం**




ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మిస్తున్న వైద్య కళాశాలల నిర్వహణపై పీపీపీ విధానం ఇప్పుడు రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దీనిని ప్రైవేటీకరణగా అభివర్ణిస్తూ రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపట్టినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం, పార్లమెంటరీ కమిటీల నుంచి ఈ విధానానికి లభిస్తున్న మద్దతు వైసీపీని ఇరకాటంలోకి నెట్టింది. ఏపీలో పది కొత్త మెడికల్ కాలేజీల నిర్వహణకు పీపీపీ విధానాన్ని అమలు చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయంపై వైసీపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతోంది. ఇప్పటికే కోటి సంతకాల సేకరణతో ప్రజల్లోకి వెళ్లిన వైసీపీ, ఇది పేదల వైద్యానికి తీరని ద్రోహమని ఆరోపిస్తోంది. అయితే, ఈ పోరాటంలో ఆ పార్టీకి ఇప్పుడు స్వంత ఎంపీల నుంచి, అటు కేంద్రం నుంచి అనూహ్య సవాళ్లు ఎదురవుతున్నాయి. వైద్య విద్యలో పీపీపీ విధానం మేలని పార్లమెంటరీ స్థాయి సంఘం స్పష్టమైన సిఫార్సులు చేసింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ కమిటీలో వైసీపీ ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి సభ్యుడిగా ఉన్నారు. ఈ అంశంపై టీడీపీ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టిన గురుమూర్తి.. తాము పీపీపీని కేవలం కొత్త ప్రాజెక్టులకే సూచించామని, ఇప్పటికే పూర్తైన లేదా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటుకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నామని వివరణ ఇచ్చారు. అయితే, కమిటీ నివేదికపై సంతకం చేసిన తర్వాత ఇప్పుడు బయట వ్యతిరేకించడం రాజకీయంగా వైసీపీకి కొంత ఇబ్బందికరంగా మారిందిపీపీపీ విధానాన్ని ప్రైవేటీకరణగా చిత్రీకరిస్తున్న వైసీపీకి కేంద్ర మంత్రి జేపీ నడ్డా ప్రభుత్వానికి రాసిన లేఖ రూపంలో పరోక్షంగా గట్టి కౌంటర్ ఇచ్చారు. పీపీపీ అంటే ప్రైవేటీకరణ కాదని, ఇది మౌలిక సదుపాయాల వేగవంతమైన అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన సమర్థించారు. అంతే కాకుండా, ఈ ప్రాజెక్టులకు వైబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద 30 నుంచి 40 శాతం వరకు మూలధన సబ్సిడీని కేంద్రం అందిస్తుందని, నిర్వహణ వ్యయం లోనూ 25 శాతం భరిస్తామని ఏపీ ప్రభుత్వానికి లేఖ రాశారు. దీంతో వైసీపీ చేస్తున్న అవినీతి ఆరోపణలు తేలిపోయినట్లయింది. ఇప్పుడు పీపీపీ విధానాన్ని వైసీపీ వ్యతిరేకిస్తే బీజేపీపైనా ఆరోపణలు చేసినట్లే. కేంద్రంపై కూడా యుద్ధం చేసినట్లే. ఢిల్లీ స్థాయిలో బీజేపీతో సఖ్యతగా ఉంటూ, రాష్ట్రంలో మాత్రం అదే బీజేపీ మద్దతు ఇస్తున్న విధానాలను వ్యతిరేకించడం వైసీపీకి సవాలుగా మారింది. ఇప్పటికి ఇప్పుడు బీజేపీని వ్యతిరేకిస్తూ వైసీపీ ఉద్యమాలు చేసే పరిస్థితుల్లో లేదు. అందుకే ఈ నిందను కేవలం చంద్రబాబుపైకి నెట్టేందుకే వైసీపీ మొగ్గు చూపుతోంది. అయితే ఇప్పుడు వెనక్కి తగ్గితే వైసీపీ పోరాటం నవ్వుల పాలవుతుంది. అందుకే పీపీపీ విధానం ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందదని, మెనేజ్మెంట్ కోటా సీట్లను రూ. 60 లక్షల వరకు అమ్ముకుంటారని ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసీపీ భావిస్తోంది. ఇప్పటికే గవర్నర్‌కు వినతిపత్రం ఇచ్చిన వైసీపీ, అవసరమైతే కోర్టులను ఆశ్రయించేందుకు సిద్ధమవుతోంది. మొత్తం మీద, ఒకవైపు కేంద్రం నుంచి 40శాతం సబ్సిడీ హామీ, పార్లమెంటరీ కమిటీ క్లీన్ చిట్ ఉండటంతో, వైసీపీ చేస్తున్న ప్రైవేటీకరణ ప్రచారం క్షేత్రస్థాయిలో తేలిపోతోందన్న భావన వ్యక్తమవుతోంది.

# హైస్పీడ్ కనెక్టివిటీతో ట్రాఫిక్ ఫ్రీ ట్రంక్ రోడ్లు

**అమరావతి- సూర్య వాస్తవం**

ఆధునిక సౌకర్యాలతో ప్రధాన రహదారుల నిర్మాణం వేగవంతమైంది. హైస్పీడ్ కనెక్టివిటీ లక్ష్యంగా, 50-60 మీటర్ల వెడల్పుతో ఆర్టీరియల్ రహదారులను నిర్మిస్తున్నారు. ఈ-11, ఈ-13, ఈ-15 రహదారులను జాతీయ రహదారి 16తో అనుసంధానం చేస్తున్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డు (ఈ-3) నిర్మాణం, వరద నీటి నియంత్రణ వ్యవస్థ, తాగునీటి పైపులు, డ్రైనేజీ, విద్యుత్, ఇంటర్నెట్ కేబుల్స్ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రధాన రహదారుల నిర్మాణం వేగవంతమైంది. రాబోయే వందేళ్ల అవసరాలకు తగ్గట్టుగా.. ట్రాఫిక్ సమస్యలు లేకుండా విశాలంగా, ఆధునిక సౌకర్యాలతో ఈ రోడ్లను నిర్మిస్తున్నారు. హైస్పీడ్ కనెక్టివిటీతో పాటుగా అందించడమే లక్ష్యంగా ఈ రోడ్లు నిర్మిస్తున్నారు. ట్రాఫిక్ జామ్ అవ్వకుండా ఉండేందుకు 50 నుంచి 60 మీటర్ల వెడల్పుతో ఆర్టీరియల్ రహదారులను నిర్మిస్తున్నారు. ఆర్టీరియల్ రహదారులు అంటే నగరంలో ముఖ్యమైన ప్రాంతాలను కలిపే ప్రధాన రహదారులు. భవిష్యత్తులో వచ్చే ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఈ పనులు చేపడుతున్నారు. రోడ్లు చాలా విశాలంగా, అన్ని ఆధునిక సౌకర్యాలతో





నిర్మిస్తున్నారు. అమరావతిలో రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి అనేక రహదారుల నిర్మాణం జరుగుతోంది. ఈ-11, ఈ-13, ఈ-15 రహదారులను జాతీయ రహదారి 16తో అనుసంధానం చేస్తున్నారు. అమరావతికి సులభంగా చేరుకోవడానికి, 9 వరుసలతో కూడిన సీడ్ యాక్సెస్ రోడ్డు (ఈ-3)ను నిర్మిస్తున్నారు. ఈ రహదారుల కింద వరద నీటిని అదుపు చేసే వ్యవస్థ, తాగు నీటి పైపులు, డ్రైనేజీ, విద్యుత్తు లైన్లు, ఇంటర్‌నెట్ కేబుల్స్ వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులన్నీ చాలా వేగంగా జరుగుతున్నాయి. ఎన్-7 రహదారిపై ఒక వంతెన నిర్మాణం కూడా జరుగుతోంది. అనంతవరం అనే ప్రాంతం దగ్గర ఈ-5 రోడ్డు నిర్మాణం కూడా వేగంగా పురోగమిస్తోంది. ఈ-3 రోడ్డును ప్రకాశం బ్యారేజ్ దగ్గర మంగళగిరి రోడ్డుతో కలపాలని ఏడీసీఎల్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పనులను 2026 ఫిబ్రవరి చివరి నాటికి పూర్తి చేయాలని అనుకుంటున్నారు. దీని కోసం తాడేపల్లి దగ్గర ఒక స్టీల్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. ఏడాదిలో ప్రధాన రహదారులన్నీ ఒక రూపు సంతరించుకుంటాయి. ప్రస్తుతం ట్రంక్ రోడ్లు నిర్మాణాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు పనులు వేగంగా జరుగుతున్నాయి. ట్రంక్ రోడ్లు అంటే ప్రధానమైన, ఎక్కువ రద్దీ ఉండే రహదారులు. ఈ రహదారుల నిర్మాణంతో పాటు, వాటి కింద అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు' అని ఏడీసీఎల్ సీఈ తెలిపారు.

# భక్త జనంతో కిటకిటలాడిన నారసింహ ఆలయం

- ఖాద్రీశుడి దర్శనానికి పోటెత్తిన లక్షలాది భక్తజనం
- తెల్లవారుజామునే శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందికుంట దంపతులు
- శ్రీవారి సేవలో కలెక్టర్ శ్యాంప్రసాద్
- భక్తులను ఆకట్టుకున్న ఆలయంలోని పుష్పాలంకరణ







**శ్రీ సత్య సాయి బ్యూరో - సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** ముక్కోటి (వైకుంఠ )ఏకాదశి పర్వదినం వస్తుందంటే కదిరి ప్రాంత ప్రజలకు పట్టలేని సంతోషం ఎందుకంటే శ్రీదేవి భూదేవి సమేత శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని ఆరోజు ఉత్తర ద్వారం కింద దర్శించుకుంటే పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం. అందువల్ల ప్రపంచ ప్రసిద్దిగాంచిన శ్రీమద్ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లక్షలాదిమంది భక్తులతో నిండిపోయింది. మంగళవారం జరిగిన ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడానికి కదిరి ప్రాంతం నుంచి కాకుండా కర్ణాటక ఇతర జిల్లాల నుంచి భక్తజనం లక్షలాది సంఖ్యలో తరలివచ్చారు. మంగళవారం తెల్లవారుజామున మూడున్నర గంటలకు ఉత్తరరాజ గోపురం కింద శ్రీమద్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు నరసింహ చార్యులు పార్థసారథి చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామిని ఉత్తర రాజగోపురం కిందకు తీసుకువచ్చారు. మొదట ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, యశోదమ్మ సతి సమేతంగా లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆర్డిఓ వివిఎస్ శర్మ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేకంగా చేయించిన పుష్పాలంకరణ భక్తులను ఆకట్టుకుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది కని విని ఎరుగని రీతిలో కళ్ళు మిరుమిట్లు గొలిపే విధంగా ఆలయంలో పుష్పాలంకరణతో పాటు విద్యుత్ దీపాలంకరణ చేయించడంతో వాటిని చూసిన భక్తులు ఆనందంతో మురిసిపోయారు. ఉదయం 10 గంటల వరకు క్యూలైన్లలో భక్తుల సంఖ్య కొంచెం తక్కువ ఉన్నప్పటికీ ఆ తర్వాత భక్తులు సంఖ్య ఒక్కసారిగా పెరిగిపోయింది. అధిక సంఖ్యలో మహిళలు శ్రీవారిని దర్శించుకున్నారు. పోలీసు ఆలయ అధికారులు అంచనా వేసింది దాని కంటే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల సంఖ్య అధికం కావడంతో ఒక్కసారిగా ఖాద్రి ఆలయమంతా ఖాద్రీశుడి గోవింద నామస్మరణలతో మారుమోగింది. సాధారణంగా భక్తులు తూర్పు రాజగోపురం ద్వారా ఆలయంలోకి వచ్చి ఆలయంలో నరసింహ స్వామికి కానుకలు సమర్పించిన అనంతరం శ్రీవారిని ఉత్తర రాజగోపురం కింద దర్శించుకుని బయటకు వస్తారు. లక్ష్మీనరసింహస్వామిని ఆలయ ప్రధాన అర్చకులు రంగురంగుల పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అయితే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిపోవడంతో దక్షిణ రాజగోపురం తలుపులను కూడా తెరిచి ఆ దారిలో కూడా భక్తులను లోపలికి వదలాల్సిన పరిస్థితి వచ్చింది. గతంలో ఎప్పుడు లేని విధంగా భక్తుల సంఖ్య ఈ ఏడాది రెట్టింపు కావడంతో ఆలయం తో పాటు పట్టణ వీధులు కూడా నిండిపోయాయి. ఖాద్రి ఆలయ అధికారులు కూడా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్లను పకడ్బందీగా ఏర్పాటు చేయడంతో భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వీలు కలిగింది. పోలీసులు కూడా ఎవరి వంతువారు సమన్వయంతో పనిచేసే భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ నేతృత్వంలో డి.ఎస్.పి శివ నారాయణస్వామి సిఐలు డివి నారాయణరెడ్డి నిరంజన్ రెడ్డి నాగేంద్ర కదిరి సబ్ డివిజన్లోని ఎస్ఐలతో పాటు శ్రీ సత్యసాయి జిల్లాలోని పోలీస్ అధికారులు సిబ్బంది బందోబస్తులో పాల్గొన్నారు. లక్షలాది సంఖ్యలో హాజరైన భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆయన కృపకు పాత్రులయ్యారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా పలువురు స్వచ్ఛందంగా స్వామివారికి సేవలు అందించారు. ఖాద్రి ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి వెండిదండి శ్రీనివాసరెడ్డి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలను కల్పించారు. భక్తులు లక్షలాది సంఖ్యలో తరలిరావడంతో కదిరి పట్టణ వీధులన్నీ నిండిపోయాయి. ముక్కోటి ఏకాదశి సందర్భంగా పట్టణంలోకి వచ్చే వాహనాలను పోలీసు అధికారులు దారి మళ్లించి ట్రాఫిక్ కాంక్షలను విధించారు. దీనివల్ల భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండాపోవడంతో శ్రీవారిని కల్లారా చూసి తరించారు.

# చంద్రబాబు పాలనలో 2025 విఫల నామ సంవత్సరం

**- కనీసం 2026 సఫల నామ సంవత్సరం కావాలని ఆశిద్దాం**
**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** చంద్రబాబు పాలనలో 2025వ సంవత్సరం విఫల నామ సంవత్సరంగా తయా రైందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2025 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు నేత్రుత్వంలో కూటమి ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని తులసి రెడ్డి అన్నారు. రైతుల పరిస్థితి కడు దయనీయంగా తయారయింది. రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లభించలేదు. ఎరువులు ధరలు విపరీతంగా పెరిగాయి. యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పంటల బీమా అమలు కాలేదు. పంట నష్టపరిహారం అందలేదు. అన్నదాత సుఖీభవ పథకం పంచ పాండవులు మంచం కోళ్లలా తయారయింది. ఒక సంవత్సరం అసలు అమలే కాలేదు. ఏడాదికి ప్రతి రైతు కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పి అందులో 6000 రూపాయలు కోత పెట్టడం జరిగింది. తొమ్మిది లక్షల మంది రైతులకు ఇవ్వలేదు. కౌలు రైతులకు ఇవ్వలేదు. ప్రతి నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3000 రూపాయలు ఇస్తామని చెప్పి మూడు పైసలు కూడా ఇవ్వలేదు. ఆడబిడ్డ నిధి కింద 19- 59 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పి 15 పైసలు కూడా ఇవ్వలేదు. ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని చెప్పి అమలు చేయకుండా నమ్మించి మోసగించడం జరిగింది. ఆరోగ్యశ్రీ అనారోగ్య శ్రీ అయింది. 6900 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు చెల్లించలేదు. రాష్ట్రం అప్పుల కుప్ప అయింది. విద్యుత్ త్ సర్దుబాటు చార్జీల పేరుతో 15485 కోట్ల రూపాయల అదనపు భారం మోపి వీర బాదుడు బాధింది.

మండలానికి నాలుగు మద్యం షాపులు 40 బెల్ట్ షాపులు గా మద్యం పాలసీ తయారైంది. మూడు జోకర్లు ఆరు కళావరులుగా జూదం విచ్చలవిడిగా సాగుతోంది. డ్రగ్స్ గంజాయి దుష్ట సంస్కృతి పాఠశాలల్లో కూడా ప్రవేశించింది. ప్రత్యేక హోదా కానీ, విభజన చట్టంలోని అనేక అంశాలు కానీ అమలు కాలేదు, పులివెందులతో సహా 10 ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రవేట్ పరం చేయాలని నిర్ణయించడం చారిత్రాత్మక తప్పిదం. ఈ విధంగా 2025 లో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అన్ని విధాల విఫలమైందని,కనీసం వచ్చే 2026 నూతన సంవత్సరంలోనైనా సఫలం కావాలని తులసి రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్వామివారి సేవలో హెచ్ఎల్‌సి చైర్మన్




**సింహాద్రిపురం - సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని, మంగళవారం సింహాద్రి పురంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి సతీసమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఉత్తర ద్వారం ద్వారా గోవిందుని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనం గావించారు. ఆ శ్రీనివాసుని కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ సమైక్యత శిబిరంలో
## డిగ్రీ కళాశాల విద్యార్థి నరసింహ



**వేంపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 30 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో యువజన కేంద్ర సర్వీసుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన జాతీయ సమైక్యత శిబిరానికి వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి లక్ష్మీనరసింహ ఎంపిక కావడం హర్షినియమని కళాశాల ప్రిన్సిపల్ ఎస్సీ ఎస్ నాగేంద్ర తెలియజేశారు. ఈ సదస్సు హైదరా బాదులోని ఎంఎల్ఆర్ టెక్నాలజీ విద్యాలయంలో డిసెంబర్ 22 నుంచి 28 వరకు జరిగిందని, ఈ శిబిరంలో సామాజిక, పర్యావరణ అంశాలతో పాటు సామాజిక బాధ్యత ఆవశ్యకతను నేర్చుకున్నట్లు, ఈ విషయాల పట్ల సమాజంలో అవగాహన కలిగించాలని ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం. ఓబుల్ రెడ్డి, డాక్టర్ సి .మల్లేశ్వరమ్మ విద్యార్థిని అభినందిస్తూ, ఆకాంక్షించారు. ఈ విద్యార్థికి ప్రశంసా పత్రం కూడా అందించడం జరిగినది.

# ఆడబిడ్డ చదువు అవనికి వెలుగు

- మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్
- చదువుతో పాటు క్రమశిక్షణ సేవాగుణం అలరచుకోవాలి
- ప్రిన్సిపల్ శ్రీనివాసులు



**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** ఆడబిడ్డ చదువు అవనికే వెలుగు అని పులివెందుల మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూని యర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారిణి నాగేంద్రమ్మ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ముగింపు సమావేశం ప్రభుత్వ ఉన్నత పాఠశాల(మెయిన్)లో నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన ముని సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ నేటి సమాజం లో ప్రతి ఆడబిడ్డ తప్పనిసరిగా చదువుకోవడం తద్వారా ఆ కుటుంబం, గ్రామం అభివృద్ధి తోనే దేశాభివృద్ధి చెందుతుంది. అందుకే ఆడబిడ్డ చదువు అవణికి వెలుగు అన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు మరియు ఇన్ ఛార్జ్ ప్రధానో పాధ్యాయులు ప్రసాద్ లు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని ఈ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ద్వారా వారం రోజుల పాటు వివిధ రకాల సేవా కార్యక్రమాలతో ప్రజల్లో మమేకమై ఈ ప్రత్యేక శిబిరం విజయవంతం చేసిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారిణి డాక్టర్ నాగేంద్రమ్మకు, వాలంటీర్లకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ శిబిరం మీ జీవితంలో ప్రత్యేక గుర్తింపు గా భావించి ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రమ శిక్షణ, సేవాగుణం అలవరచుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లా డుతూ ముందుగా నేత్రదానం ఆవశ్యకత కలిగిన పోస్టర్‌లను అతిధుల చేతుల మీదుగా విడుదల చేశారు. కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు ఎవరు మరణించిన వయసు పరిమితం లేకుండా నేత్రదానం అవగాహనా కలిగించి 9966509364 కి సమాచారం ఇచ్చి నేత్రదానం తో అంధులకు వెలుగులు నింపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. అనంతరం ఈ శిబిరం నిర్వహించిన ఆటల పోటీలలో గెలు పొందిన విద్యార్థినిలకు బహుమతులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ లకు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.




## పత్తికొండ నుండి విజయవాడకు బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలి....!

### - ఆర్టీసీ డిఎంకి యువ స్పందన వినతి!



**పత్తికొండ - సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** పత్తికొండ డిపో నుండి విజయవాడ, శ్రీశైలానికి కొత్త సర్వీసు ఏర్పాటు చేయాలని పత్తికొండ యువ స్పందన ఉపాధ్యక్షుడు లక్ష్మన్న, సెక్రటరీ నాగరాజు కోరారు. బుధవారం పత్తికొండ బస్టాండ్ ను పరిశీలిం చేందుకు వచ్చిన ఏపీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావుకు నూతన సర్వీసులు ఏర్పాటు చేయాలని యువ స్పందన సొసైటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పత్తికొండ డివిజన్ ప్రాంతం చుట్టుపక్కల నుండి విజయవాడకు మరియు శ్రీశైలానికి చాలామంది ప్రజలు, విద్యార్థులు, కూలీలు వెళ్లి వస్తుంటారని తెలిపారు. అలాగే కడప, బ్రహ్మంగారి మఠం ప్రాంతాలకు భక్తులు వెళ్లి వస్తున్నారని అన్నారు. పత్తికొండ డిపో నుండి సుదూర ప్రాంతాలకు బస్సులు లేనందువలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పత్తికొండ డిపో నుండి పాత బస్సులను నడపడం వల్ల డ్రైవర్, కండక్టర్ తో పాటు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పత్తికొండ నుండి విజయవాడ, శ్రీశైలం మరియు బ్రహ్మంగారిమఠం శ్రీశైలం ప్రాంతాలకు కొత్త సర్వీస్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ స్పందన సొసైటీ సభ్యులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వజ్ర కవచ గోవిందుడిగా శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర స్వామి




**వేంపల్లె - సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని వేంపల్లి పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం (ఎద్దులకొండపై) గల శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి ఆలయంలో వజ్ర కవచ గోవిందుడిగా భక్తులకు దర్శనమిచ్చారని ఆలయ ఈఓ హనుమంతరావు, చైర్మన్ పివి. రమణ లు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు హరిప్రవీణ్ నేతృత్వంలో ఉదయాన్నే 4 గంటలకు స్వామివారికి ఏకాంత అభిషేకం, తిరుప్పావై, కైంకర్యాలు, నక్షత్ర హారతులు, విశేష పూజలు నిర్వహించామన్నారు. అనంతరం వైకుంఠ ద్వారాలకు పూజ చేసి భక్తులకు వైకుంఠ ద్వారం ద్వారా దర్శనం కల్పిం చారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో వృషశైలనాథుని రూపాన్ని ముగ్గుగా వేశారు. అది భక్తులను ఆకట్టుకుంది. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ముక్కోటి ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న
## ఎమ్మార్వో షర్మిల, కూటమి నాయకులు





**పామిడి -సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** పామిడిలోనే అతిపురాతన శ్రీ అనంత గజ గరుడ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం భక్తులచే పోటెత్తింది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారానికి పూలతో అలంకరణ చేసి ఆలయ ప్రవేశం కల్పించారు. స్వామి వారిని నరసింహ స్వామి రూపంలో అలంకరణ చేశారు. విష్ణు సహస్రనామ పారాయణం పఠి ంచారు. తెల్లవారుఝమున అభిషేక అలంకరణ చేశారు. స్వామి భూదేవి శ్రీదేవి అమ్మవార్లను పల్లకిలో ఉంచి సుఘంద పుష్పలతో అలంకరించి ప్రాకర ఉత్సవం చేశారు. అనంతరం గరుడ సేవ చేశారు. వేలాది మంది భక్తులు క్యూ లైన్లలో ఉత్తర ద్వార ప్రవేశం చేసి స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. జిల్లా బీజేపీ అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఇతర నాయకులు శివ, నాగేంద్ర, పామిడి కొత్తపల్లి సొసైటీ అధ్యక్షులు బొల్లు శ్రీనివాస రెడ్డి,తహసీల్దార్ షర్మిల, ఆలయ అధ్యక్షులు కె. సాయి ప్రకాష్, ఆలయ అభివృద్ధి సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు కార్యక్రమం పాల్గొన్నారు. వేలాది మంది క్యూ లైన్లలో వెళ్ళి స్వామి వారిని దర్శించు కున్నారు. భక్తులకు కమిటీ వారు తీర్థ ప్రసాదాలు అందించారు.



## రైతు ఇంట- సంక్రాంతి పంట

**తొండూరు - సూర్య వాస్తవం, డిసెంబర్ 30 :**

దసర, దీపావళి పండుగలు టమాట,అరటి రైతులను ఆదుకోలేకపోయాయ్ని రానున్న వైకుంఠ ఏకాదశి, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలు మాత్రం వారి మోముల్లో నవ్వులు పూయిస్తున్నాయ్ని ఇళ్లలో ఆనందాల వెలుగులు నింపుతున్నాయ్ని దసరా,దీపావళి సమయంలో ధరలు తగ్గడంతో వ్యాపారులు కొనుగోలుకు ముందుకు రాలేద్ని విధి లేక రైతులు తోటలోనే చెట్ల మీద కాయలు వదిలేయాల్సి వచ్చింద్ని వారం రోజుల నుంచి అరటిని టన్ను ర్నూ 20 వేలకు కొనుగోలు చేసి గల్ఫ్ దేశాలకు ఎగుమతి చేస్తున్నార్నుజిల్లాలో 45 వేల హెక్టార్లలో అరటి సాగులో ఉంద్ని రెండు నెలల క్రితం టమాట 114 పెట్టెలు (3,648కిలోలు) ర్నూ 20 వేల నుంచి ర్నూ 40 వేలు పలికింద్ని నేడు నాణ్యతను బట్టి ర్నూ 70 వేల నుంచి రూ1న20 లక్షలు పలుకుతోంద్ని వేసవిలో ఐదు రోజులకు ఒక కోత వచ్చే టమాట్ను శీతాకాలంలో రంగు మార డానికి పది రోజుల సమయం పడుతుంద్ని దీంతో మార్కెట్లో డిమాండ్ ఏర్పడింద్ని పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా ధరలు పెరగక ముందు రోజు నాలుగు వేల బాక్సులు దిగుబడులను పురుగు రాష్ట్రాలకు తరలిం చేవార్ను ప్రస్తుతం 1000 మాత్రమే తమిళనాడు,గుంటూరు విజయ వాడకు ఎగుమతి చేస్తున్నార్ను జిల్లా వ్యాప్తంగా టమాట 3 వేల ఎకరాల్లో సాగులో ఉంది.



## శ్రీ వారి ఆశీస్సులతో అందరికీ శుభఫలితాలు చేకూరాలి

### - ముక్కోటి ఏకాదశి వేడుకల్లో ఎమ్మెల్సీ

**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించు కొని మంగళవారం ఉత్తర ద్వారం లో వెళ్లి తిరుమల శ్రీవారిని దర్శించుకునే అధృష్టం కలిగిందని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా తిరుమల ఆలయ వేద పండితులు ఎమ్మెల్సీని ఘన స్వాగతం పలికి విశేష పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామివారి సన్నిధిలో ప్రజల సంక్షేమం, అందరి ఆరోగ్యం - ఆనందం కోసం చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని వేడుకోవడం జరుగుతోందని తెలియజేస్తూ, శ్రీ వారి ఆశీస్సులతో మన అందరికీ శుభఫలితాలు చేకూరాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికి వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో జడ్పీటిసి లతా రెడ్డి విశేష పూజలు



**సింహాద్రిపురం- సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** సింహాద్రిపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని జడ్పీటిసి మారెడ్డి లతా రెడ్డి విశేష పూజలు నిర్వహించి శ్రీవారి ఆశీస్సులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా ఆలయ నిర్వహకులు ఆమెకు స్వాగతం పలుకుతూ ఉత్తర ద్వారం నుండి వెళ్లి వెంకటేశ్వరుని దర్శించుకుంటూ వేద పండితులచే విశేష పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరి ఇంట సకల శు భాలు కలగాలని రానున్న 2026 కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరికి శుభసూచకంగా మంచి జరగాలని వేడుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విశేష అలంకారంలో దర్శనమిచ్చిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి



**వేంపల్లి - సూర్య వాహనం, డిసెంబర్ 30:** ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని స్థానిక పట్టణంలోని కడప రోడ్డులో వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని పత్తితో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించామని ఆలయ ఈఓ హనుమంతరావు తెలిపారు. ఆలయ అర్చకులు తిరుమల వేణు నేతృత్వంలో తెల్లవారు జామున సూర్యోద యానికి ముందే స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, తిరుప్పావై, కైంకర్యాలు, నక్షత్ర హారతులు, విశేష పూజలు నిర్వ హించామన్నారు. భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించారు. అనంతరం వైకుంఠ ద్వారాలకు పూజ చేసి భక్తులకు వైకుంఠ ద్వారం ద్వారా కలియుగ దైవం వెంకన్న దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనంతో మోక్షం లభిస్తుందని స్వామివారి దర్శనార్థం వేల సంఖ్యలో క్యూలో భక్తులు పోటెత్తారు. ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణంతో మారుమ్రోగింది. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి ఛైర్మన్ పి.వెంకటరమణ, సభ్యులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు

### - ఎస్ఐ తిరుపాల్ నాయక్



**వేంపల్లె - సూర్య వాస్తవం, డిసెంబర్ 30 :** వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక పట్టణంలోని గండి రోడ్డు, తదితర ప్రాంతాల్లో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సైతిరుపాల్ నాయక్ మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, అందుకు అనుగుణంగా నడుచుకోవా లన్నారు. మద్యం సేవించి నడపడం, మైనర్‌లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. అలాగే సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుంచి బయ టకు వచ్చే సందర్భాల్లో వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, వాహన పత్రాలు, తమ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ లు

# ఘనంగా హిందూ సమ్మేళనం




**వేముల- సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** మండల కేంద్రంలోని తిరుమలయగుట్టపై గల శివాలయంలో మంగళవారం సాయం త్రం జరిగిన హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వ హిందూ సమ్మేళనం అత్యంత ఘనంగా విజయవంతంగా జరిగింది. హిందూ ఐక్యత మరింత బలోపేతం కావాలన్న నినాదంతో వేలాది మంది హిందువులు హాజరు కాగా ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ శ్రీ శ్రీ నాగేంద్ర మహాధర స్వామీజీ,జయపాల్ రెడ్డి హిందూ ధర్మ మహత్తును వివరించారు. అంతకుముందు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నారుల నృత్యాలు, మహిళల కోలాటాలు సందడి చేశాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లా డుతూ, సెక్యులరిజం పేరుతో హిందువులు ఎదుర్కొంటున్న సమస్యలు, హిందూ దేవాలయాలపై జరుగుతున్న దోపిడీలు, హిందువులపై జరుగుతున్న దాడులపై ఆవేదన వ్యక్తం చేశారు. హిందువులంతా ఏకమై ఒక్కతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు.

హైందవ ధర్మంతోనే నైతికత - కమలానంద భారతి

ముఖ్య అతిథిగా పాల్గొన్న కమలానంద భారతి మాట్లాడుతూ, హైందవ ధర్మంతోనే నైతికత, ఆత్మజ్ఞానం సాధ్యమవుతుందని అన్నారు. సనాతన హైందవ ధర్మం అత్యంత ప్రాచీనమైనదని, దాని గొప్పతనం విశ్వవ్యాప్తమైందని వివరించారు. హిందూ దేవాల యాల ప్రాముఖ్యతను, సనాతన ధర్మ విశిష్టతను వివరించారు. సెక్యులరిజం పేరుతో కొందరు మతోన్మాదులు సనాతన హైందవ ధర్మాన్ని నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని, అలాంటి శక్తుల నుంచి మనల్ని మాత్రమే కాకుండా దేశాన్ని కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందని అన్నారు. ప్రపంచంలో హిందువులు ఉన్న ఏకైక దేశం భారత్ అని గుర్తుచేశారు. యుగాల చరిత్ర కలిగిన సనాతన హైందవ ధర్మాన్ని కాపాడుకోవడం మనందరి కర్తవ్యమని పిలుపునిచ్చారు. హిందూ ధర్మ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న వారికి సన్మానం చేసి జ్ఞాపికలు అందజేశారు.

## వైకుంఠ ద్వార దర్శనంతో ఆధ్యాత్మిక ఉత్సవం



**తొండూరు- సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** తొండూరు మండల కేంద్రంలోని ప్రసిద్ధ శివాలయం, వేణుగోపాల స్వామి ఆలయం లో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించు కుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు ఆత్మ కూరు కరణం నాగరాజా రావు ఆధ్వర్యంలో శాస్త్రోక్త విధానా లతో ఉదయం నుంచే స్వామివారికి అభిషేకాలు, అలంకరణ సేవలు భక్తిశ్రద్ధలతో నిర్వహించ బడ్డాయి. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాన్ని పూలతో పాటు విద్యుద్దీపాలతో సుందరంగా అలం కరించారు. వైకుంఠ ద్వారం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి దీక్షతో ఉపవాసాలు ఉండి స్వామివారి దర్శనానికి క్యూలలో నిలబడ్డారు. ఈ సందర్భంగా అర్చకులు వైకుంఠ ఏకాదశి మహత్యాన్ని వివరించారు. ఈ పర్వదినాన ఉపవాసం ఉండి, భక్తితో స్వామివారిని ప్రార్థిస్తే పాప విముక్తి లభించి మోక్ష ద్వారాలు తెరుచుకుంటాయని శాస్త్రోక్తంగా వివరించారు. ఆలయ ప్రాంగణమంతా భజనలు, నామస్మరణలతో మార్మోగింది. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణీ చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సేవకులు కార్యక్రమాల నిర్వహణలో చురుకుగా పాల్గొ న్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా నిర్వహించిన ఈ ప్రత్యేక పూజలు భక్తుల్లో ఆధ్యా త్మిక భావాన్ని మరింత బలపరిచాయని గ్రామస్థులు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి.

## వేరుశనగ సాగులో సస్యరక్షణతోనే అధిక దిగుబడి

### - జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు బి.చంద్రా నాయక్



**వేముల- సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** వేరుశనగ పంటలో సస్యసంరక్షణతోనే అధిక దిగబడులు సాధించవచ్చ వచ్చని జిల్లా వ్యవసాయ శాఖ జెడి చంద్ర నాయక్ పేర్కొన్నారు.మండల కేంద్రంలోని స్థానిక రైతు సేవాకేంద్రంలో మంగళవారం వేరుశనగ సాగు చేసే రైతులకు పంటల యాజమాన్య పద్ధతులు మరియు అధిక దిగుబడులు సాధించేందుకు స్థానిక మండల వ్యవసాయ అధికారి ఓబులేసు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు బి.చంద్రనాయక్ మాట్లా డుతూ వ్యవసాయ శాఖ ద్వారా వేరుశనగ మినీ కిట్లు పొందిన రైతులు తప్పనిసరిగా వేరుశనగ పంట సాగు చేయాలన్నారు. అదేవిధంగా శాస్త్రీయంగా వ్యవసాయ యాజమాన్య పద్ధతులు ద్వారా తక్కువ పెట్టుబడి తోటి అధిక దిగుబడి సాధించాలని పేర్కొన్నారు. పంట వేసే ప్రతి రైతు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేపించుకోవాలని సూచించారు. అందుకు అను గుణంగా భవిష్యత్తులో రాబోయే వివిధ రకాల సదుపాయాలు అవకాశాలు పొందాలని రైతులకు తెలిపారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మహేష్ కుమార్ మాట్లాడుతూ పంట విత్తిన సమయం నుండి పంట కోసే వరకు వివిధ రకాల పురుగులు మరియు తెగులు నివారణకు సస్యరక్షణ పద్ధతులను రైతులకు క్లుప్తంగా వివరించారు.అదేవిధంగా స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా శాస్త్రవేత్తలు సూచనలు సలహాలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఆయన రైతులను ఉద్దేశించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా సీనియర్ నాయకుడు పేర్ల శేషారెడ్డి, అగ్రికల్చర్ అసిస్టెంట్ నియాజుల్ల, ఏఈఓ సురేష్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది భాస్కర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చట్టాలు- హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

### - పులివెందుల అర్బన్ సీఐ సీతారామిరెడ్డి



**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** ప్రతి ఒక్కరూ చట్టాలు, పౌర హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని పులివెందుల అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పులివెందుల రూరల్ పరిధిలోని బొగ్గుడు పల్లె గ్రామంలో సివిల్ రైట్స్‌కు సంబంధించి అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ఎస్సీ, ఎస్టీ వర్గానికి సంబంధించిన హక్కుల గురించి వారికి తెలియజేస్తూ మీ హక్కులకు ఎవరైనా ఎవరైనా భంగం కలిగిస్తే మా దృష్టికి తీసుకువస్తే వారికి సహాయ సహకారాలు అందించేందుకు రెవెన్యూ, పోలీసు సిబ్బంది అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో పులివెందుల రెవిన్యూ డిప్యూటీ తహశీల్దార్ వెంకట రెడ్డి, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ షేక్షావలి, వీఆర్వో బాబు, రెవెన్యూ అసిస్టెంట్ బాబు తదితరులు పాల్గొన్నారు.





## ఎస్సీ రైతులకు హార్టీ మిల్లెట్ ఇన్‌పుట్లు పంపిణీ

### - సుస్థిర వ్యవసాయం, రైతుల ఆదాయం పెంపే లక్ష్యంగా ప్రభుత్వ అడుగులు

### - వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ నాగరాజు



**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** హార్టీ మిల్లెట్ సాగు ప్రోత్సాహం, సుస్థిర వ్యవసాయం, రైతుల ఆదాయం పెరు గుదల లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పులి వెందుల ఉద్యానవన కళా శాలలో ఎస్సీ రైతులకు హార్టీ మిల్లెట్ ఇన్పుట్ల పంపిణీ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ నాగరాజు పేర్కొన్నారు. పోషక భద్రత, వాతావరణ మార్పులకు అనువైన వ్యవసాయం మరియు సుస్థిర వ్యవసాయ విధానాల్లో హార్టీ మిల్లెట్ ప్రాధాన్యతను, జీవ ఎరువులు, జీవ ఆధారిత ఇంపుట్ల వినియోగం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడి తగ్గుతుందని, హార్టీ మిల్లెట్లు ఎండు భూములు, వర్షాదారిత వ్యవసాయానికి ఎంతో అనుకూలమైన పంటలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ రామారావు, ఉద్యానవన శాఖ అధికారి రాఘవేంద్రారెడ్డి, ప్రొఫెసర్ రమేష్ నాయుడు, బోధన సిబ్బంది శరత్ కుమార్ రెడ్డి, నాగలక్ష్మి, పులివెందుల పరిసర ప్రాంతాల ఎస్సీ రైతాంగం తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా కేంద్రంగా

# రాయచోటినే కొనసాగించాలి

### - ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ




**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటినే కొనసాగించాలని లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని స్థానిక వైఎస్ఆర్ సర్కిల్‌లో వివిధ పాఠశాల లకు చెందిన విద్యార్థినీ విద్యార్థులతో పాటు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు,ఎంపీటీసీ సభ్యులతో కలిసి మానవహారం ఏర్పాటుచేసి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కార్యాల యం ఎదుట నిరసన కార్యక్రమాన్ని తెలిపారు. ఈ ర్యాలీలు మదనపల్లె వద్దు రాయచోటి ముద్దు, సీఎం డౌన్ డౌన్, రాయచోటిని జిల్లా కేంద్రంగా ఉంచాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాల యంలో అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని కొనసా గించాలంటూ తహసిల్దార్ క్రాంతి కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వెనకబడిన రాయచోటి ప్రాంతానికి కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించి అన్నమయ్య జిల్లా కేంద్రం లేకుండా మదనపల్లిను జిల్లా కేంద్రంగా ప్రకటించడం జరిగిందన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చొరవతో అప్పటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి తనకు దక్కే అవకాశం ఉన్న మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదులుకొని రాయ చోటి ప్రాంతం అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అన్నమయ్య జిల్లా కేంద్రంను రాయచోటికి తీసుకొచ్చారన్నారు.అన్ని ప్రాంతాలకు అణువుగా ఉండే రాయచోటిని కాదని ప్రస్తుత ముఖ్యమంత్రి జిల్లా కేంద్రం లేకుండా చేశారన్నారు.

2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయచోటి బంగ్లా సర్కిల్లో రాయచోటి ప్రాంత ప్రజల సమక్షంలో అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోట్లోనే ఉంటుందంటూ అబద్ధపు హామీ గుప్పించి ఎన్నికల్లో తమ పబ్బం గడుపుకున్నారన్నారు. ఏరు దాటక ముందు ఏటి మల్లన్న.. ఏరు దాటాక బోడి మల్లన్న అన్న చందంగా చంద్రబాబు నాయుడు తీరు ఉన్నదని అన్నారు. ఇప్పుడిప్పుడే రాయచోటి ప్రాంతం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని అలాంటి తరుణంలో కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు తో రాయచోటిని జిల్లా కేంద్రం లేకుండా ప్రకటించడం బాధాకరమన్నారు. ఇంతటితో ఈ ఉద్యమం ఆగదని రాయచోటి జిల్లా కేంద్రంగా ప్రకటించే వరకు పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు, వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి వేడుకలలో బివిఎస్ ఆర్ ట్రాన్స్‌పోర్ట్ అధినేత



**పులివెందుల- సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** పులివెందుల పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో కొలువైన వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి పూజలు వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వరదా చార్యులు వేకువ జామున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్తర ద్వార దర్శనంకల్పించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర ద్వారా దాత బివిఎస్ ఆర్ ట్రాన్స్‌పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి ఉత్తరద్వారాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతో షంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించిన ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న అన్నారు.

## పూర్వ విద్యార్థుల ముందస్తు నూతన సంవత్సర వేడుకలు



**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** చిన్ననాటి చెలిమి స్నేహమే జీవితంలో ఘనమైన జ్ఞాపకాలని పూర్వ విద్యార్థుల ముందస్తు నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పూర్వ విద్యార్థి మిత్రులు పేర్కొన్నారు. పులివెందులలో 1991-92 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన టువంటి విద్యార్థులు ముందస్తు నూతన సంవత్సర వేడుకలలో భాగంగా ఒక వేదికను ఏర్పాటు చేసుకొని పాఠశాల జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, ఆనందభరిత క్షణాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆనాటి కాలంలో గురువులు విలువలతో కూడిన విద్యను బోధించడం ద్వారానే నేడు మన జీవితాల్లో అనేక విజయాలు చోటు చేసుకోవడం గర్వకారణమని, మిత్రులలో ఎవరికైనా ఆపద వచ్చినా పరస్పరం ఆదుకోవాలని, సమాజానికి మరింత సేవ చేయాలని, గురువులను స్మరించుకుంటూ మరియు మిత్రులు ఎప్పటికప్పుడు భేటీ అవుతూ చిన్ననాటి చెలిమి స్నేహాన్ని ఆస్వాదించాలని, ప్రస్తుత విద్యార్థి తరానికి మార్గదర్శకులుగా నిలిచి తమ వంతు సహకారం అందించే ప్రయత్నం తప్పక చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 1991 92 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యానభ్యసించిన మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

## బాంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై

# దాడులు మానవ హక్కులపై నేరం

### - వారిని రక్షించేందుకు దౌత్యపరమైన ఒత్తిడి పెంచాలి
### - మైనారిటీ నాయకుడు బిఎం నాదే ఆలీ ( నాదల్)



**రాయదుర్గం - సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** బాంగ్లాదేశ్ లో హిందూ మైనారిటీలపై కొనసాగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాయదుర్గం మైనారిటీ నాయకులు బిఎం స్పష్టం చేశారు. ఈ దాడులు కేవలం మతపరమైన ఘర్షణలు కాదు, అవి మానవ హక్కుల పై జరిగిన బహిరంగ నేరాలు అని ఆయన వ్యాఖ్యానించారు. బాంగ్లాదేశ్ ఏర్పాటుకు భారత దేశమే కారణం. అదే దేశంలో మైనారిటీలపై భారతీయులపై హింస అమానుషం అనే ఆయన అన్నారు. 1971 లో బాంగ్లాదేశ్ ఏర్పాటుకు భారతదేశం తన సైనిక శక్తిని, రాజకీయ మద్దతును, మానవత విలువలను ఉపయోగించి చరిత్ర పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. అప్పుడు లక్షలాది శరణార్థులకు ఆశ్రయం ఇచ్చి, తమ వనరులను త్యాగం చేసి బాంగ్లాదేశ్ కు స్వేచ్ఛను అందించిన దేశం భారత్ అని తెలిపారు. అలాంటి భారతదేశం మద్దతుతో నిలిచిన బాంగ్లాదేశ్ లోనే ఇప్పుడు హిందువు మైనారిటీలు భయం, ఆడచివేత, హింసకు గురవడం దురదృష్టకరం అని బి.ఎన్ నాదల్ అన్నారు. భారత్ బాంగ్లాదేశ్ కు అందించిన లాభాలు కానీ నేడు అదే దేశం భారతీయ విలువలను మరచిందని ఆయన అన్నారు. భారతదేశంలో బంగ్లాదేశ్ కు స్వాతంత్రం సాధించడానికి మన సైనిక మద్దతు అంతర్జాతీయ గుర్తింపునకు దౌత్య సహకారం కోట్ల రూపాయల అభివృద్ధి సహాయం విద్యుత్ నీటి వనరుల ఒప్పందాలు వాణిజ్యం రవాణా ఎగుమతుల్లో ప్రత్యేకత సౌకర్యాలు కోవిడ్ సమయంలో టీకాలు వైద్య సహాయం రైల్వే పోర్టు ప్రాజెక్టుల ద్వారా మౌలిక సదుపాయాల మద్దతు ఇలా బాంగ్లాదేశ్ అభివృద్ధిలో భారతదేశంలో కీలక భాగస్వామిగా నిలిచిన ఇప్పుడు అదే దేశంలో హిందూ మైనారిటీలపై జరుగుతున్న దాడులు రెండు దేశాల స్నేహానికి మచ్చగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మత సమస్య కాదు ఇది మానవత్వం పై యుద్ధం హిందూ దేవాలయాలపై దాడులు,ఇళ్ల దహనం, మహిళలు పిల్లలపై దాడులు జరుగుతుండటం ప్రజాస్వామ్య దేశానికి తగదని బి.ఎం నాదల్ మండిపడ్డారు. ఈ దాడులు మతాల మధ్య పోరు కాదు. ఇవి మానవ హక్కులపై సాగుతున్న భయంకరమైన దాడులు ప్రపంచం నిశ్శబ్దంగా ఉంటే, రానున్న రోజుల్లో ఏమైనారిటీ సురక్షితంగా ఉండదు. కేంద్ర ప్రభుత్వ వానికి డిమాండ్ భారత ప్రభుత్వం బాంగ్లాదేశ్ పై దూర్తపరమైన ఒత్తిడి పెంచాలని ఆయన అన్నారు. ఇక్కడ హిందూ మైనారిటీలపై పూర్తి భద్రత కల్పించాలని హామీ తీసుకురావాలని అన్నారు. అంతర్జాతీయ వేదికపై ఈ అంశాన్ని మానవ హక్కుల సమస్యగా లేవనెత్తాలని మైనార్టీ నాయకులు బి ఎం నాదల్ డిమాండ్ చేశారు.

## ప్రతి రైతు రీ సర్వే తప్పనిసరిగా చేయించుకోవాలి




**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం, డిసెంబర్ 30 :** భూమి పట్టా ఉన్న ప్రతి రైతు రీసర్వే తప్పకుండా చేయించుకోవాలని తహ శీల్దార్ క్రాంతి కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కోనంపేట బి.ఎర్రగుడి దప్పేపల్లి గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమి పట్టా ఉన్న ప్రతి రైతు రీ సర్వే తప్పకుండా చేయించుకోవాలన్నారు. గత బ్రిటిష్ కాలంలో ఇచ్చిన పట్టాలను హెచ్చు తగ్గులు లేకుండా కొలతలు సక్రమంగా లేకుండా పట్టాలు ఒకరి పేరుతో ఉండి మరొకరి పేరుతో అక్రమంగా పట్టాదారు పాసుపుస్తకం ఎక్కించుకున్న వాటిపైన పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి రీ సర్వే చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేష్ విఆర్ఓ రైతులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధిలో యూటిఎఫ్ కృషి ప్రశంసనీయం

### - యూటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

**పులివెందుల- సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** పులివెందుల లోని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నివాసంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యూటిఎఫ్ రూపొం దించిన డైరీ, క్యాలెండర్‌లను ఎమ్మెల్సీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యూ టి ఎఫ్ కీలక పాత్ర పోషిస్తోందని, అలాగే ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు నిరంతరం కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ఉపాధ్యాయ సంఘాల పాత్ర అత్యంత కీలకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యూ టి ఎఫ్ ప్రతినిధులు ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్సీశ్రీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, ఉద్యోగులు-ఉపాధ్యాయుల సమస్యలపై కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని, త్వరలోనే సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, జిల్లా సహాధ్యక్షులు వై. రవికుమార్, జిల్లా ట్రెజరర్ కె. నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి. రమణ, జి. గోపీనాథ్, సి.సుదర్శన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డి.కృష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కె. గంగన్న, బి. రవిశంకర్, కె. రామాంజనేయులు, ఎస్. రమేష్ బాబు, టి.వి. రమణ, శ్రీనివాస రెడ్డి, యుగంధర్, ఎం. వెంకటకృష్ణ, ఎస్.బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## యోగివేమన ఆలయాన్ని దర్శించిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్



**గాండ్లపెంట - సూర్య వాస్తవం, డిసెంబర్ 30 :** గాండ్లపెంట మండలంలోని కటారుపల్లి గ్రామంలో ఉన్న ప్రపంచ ప్రసిద్ధిగాంచిన యోగివేమన ఆలయాన్ని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ మంగళవారం సందర్శించారు. ఆలయ పీఠాధిపతి నంద వేమారెడ్డి కలెక్టర్‌కు స్వాగతం పలికి యోగివేమన జీవిత విశేషాలు వివరించారు. అనంతరం కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు. కలెక్టర్ మాట్లాడుతూ యోగివేమన బోధనలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**గాండ్లపెంట- సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** మండలంలోని కటారుపల్లి కేజీబీవీ విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ మంగళవారం ఉదయం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు, వంటగది, త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు పరిశీలించారు. విద్యార్థుల బోధనపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ దుర్గ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి



**లక్కిరెడ్డిపల్లి -సూర్య వాస్తవం, డిసెంబర్ 30 :** 2026 నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలని ఎస్సై డి.శోభ పేర్కొన్నారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 31 వ తేదీన మద్యం సేవించి వాహనాలు నడిపిన,అల్లరి చేసిన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన వారి పైన కఠిన చర్యలు తప్పవన్నారు. అలాగే వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. నూతన సంవత్సరంలో కేక్ కట్ చేసి అల్లర్లు చేసి గలాటలు జరిగితే అటువంటి వారిపైన తక్షణమే కేసులు నమోదు చేస్తామన్నారు.ప్రశాంతమైన వాతావరణంలో కొత్త సంవత్సరం వేడుకలు నిర్వహించుకోవా లన్నారు. అంతే కాకుండా ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ లేకుండా తిరుగుతున్న వారిని వెంటనే అదుపులో తీసుకొని చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మస్తాన్ పురుషోత్తం గంగాధర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ సమావేశం



**గుత్తి- సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** గుత్తి పట్టణంలో మున్సిపల్ సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్ వ న్నూర్ భీ అధ్యక్షత వహించగా,గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మి యా ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమా వేశంలో మొదట కౌన్సి లర్ వెంకట రమణ మాట్లాడుతూ గుత్తి పట్టణం అనంతపురం రోడ్డులో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని మురుగు కాలువ శాశ్వ త పరిశుభ్రతపై అధికారులను ప్రశ్నించారు. దీనికి స్పందించిన కమిషనర్ జబ్బార్ మియా, శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా త్వరలో మున్సిపల్ కార్మికులను కేటాయించి పరిశుభ్రత పనులు చేపడతామని తెలిపారు. నూతన మున్సిపల్ కార్యాలయ ని ర్మాణంపై కూడా కౌన్సిల్‌లో చర్చ జరి గింది.కౌన్సిలర్లు వాల్మీకిశివ, నజీర్,వై స్ చైర్మెన్ బిందె వరలక్ష్మి కనీసం భూమి పూజ కూడా ఎందుకు చేయలేక పోతున్నారంటూ ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులు వివరణ ఇస్తూ,టెండర్ పొందిన కాంట్రాక్టర్‌కు గతంలో చేసిన పనుల బిల్లులు రాక పోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర వుతున్నా యని, అందుకే పనులు ముందుకు సాగడం లేదని తెలిపారు. ఈ విషయమై కౌన్సిలర్ ఫరూక్ కొత్త కాంట్రాక్టర్‌ను నియ మించండి అంటూ డిమాండ్ చేయగా, పాత కాంట్రా క్టర్‌కు ఇప్పటికే నోటీసులు జారీ చేశామని, సమాధానం వచ్చిన వెంటనే తదుపరి చర్యలు తీసుకుంటామని అ ధికారులు స్పష్టం చేశారు. అనంతపురం రోడ్డు ఇరువైపుల ఆక్రమణల తొ లగింపుపై కూడా తీవ్ర చర్చ జరిగింది. ఈ అంశంపై కౌన్సిలర్ నజీర్ మాట్లా డుతూ, ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక లేకుండా కొంత దూరం మాత్రమే ఆక్ర మణలు తొలగించి అధికారులు వెను దిరుగు తున్నారని విమర్శించారు.దీ నివల్ల భవన యజ మానులు తమ ఆస్తులకు ఎంతవరకు ప్రభావం పడు తుందో తెలియక మానసిక ఆందోళ నకు గురవుతున్నారని తెలిపారు. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, కానీ ఆక్రమణల తొలగింపు ప్రణాళిక ను ముందుగానే ప్రజలకు బహిరంగంగా వివరించి,మురుగు కాలువలు ఎక్కడ, ఎంతవరకు అవసరమో స్ప ష్టత ఇవ్వాలని సూచించారు. గుత్తి మున్సిపల్ అధికారులు స్పందిస్తూ కౌన్సిలర్ల సూచనలను పరిగణనలోకి తీసుకుని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.


కాకపోతే అక్క మొత్తం స్థల రోడ్ల భవనాల శాఖ పరిధిలోకి వస్తుంది. వారు ఎలా స్పందిస్తారో తెలియదు. వారికి సమాచరం పంపిన అనంతరం ప్రజా ఆరోగ్యం,శ్రేయ స్సు దృష్ట్యా మున్సిపాలిటీ అవసర మైన అన్ని చర్యలు తీసుకొంటుందని వారు సమావేశంలో తెల్పారు. సమావేశం చివరి దశలో కౌన్సిలర్ నజీర్ తీవ్ర అసంతృ ప్తి వ్యక్తం చేశారు. తమ నిర్ణయాలకు విలువ లేకపో తే కౌన్సిల్ సమావేశాలకు రావాల్సిన అవసరం ఏమిటి అంటూ వ్యాఖ్యాని స్తూ,భవిష్యత్తులో సమావేశాలకు హాజరు కాబోనని ప్రకటించి మధ్యలో నే సమావేశం నుంచి నిష్క్రమించా రు.ఆయనను వాల్మీకి శివ ఎంతవర కు వారించినా వినకుండా బయటకు వెళ్లిపోయారు.మరో కౌన్సిలర్ మా త్రం సమావేశంలో అనేక ప్రశ్నలు,సం దేహాలు లేవనెత్తినప్పటికీ చివరకు అన్ని అజెండా లకు ఆమోదం తెలపడం అనవాయితీగా మారిందంటూ గుసగుసలతో అసంతృప్తి వ్యక్తం చేస్తూ బయటకు వెళ్లడం గమనార్హం. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ బిందె వరల క్ష్మి,కౌన్సిలర్లు వాల్మీకి శివ, నరేష్, ఖాజఖాన్, ఫరూక్,వెంకట రమణ, వరద, నజీర్, రూతమ్మ, రూపవతి, మాతంగి అంజలి, ఎం.సులోచన తదితరులు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ మేనేజర్ రాంబాబు, డి.ఈ. హేమచంద్ర, శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా, పట్టణ ప్రణాళిక అధికారి మారుతి ప్రసాద్, రెవెన్యూ అధికారి సతీశ్‌తో పాటు వివిధ శాఖల సిబ్బంది హాజరయ్యారు.

# ఎన్ఎస్ఆర్ కాలనీ రైల్వే గేటు సమస్యపై అధికార యంత్రాంగం దృష్టి



**నాయుడుపేట - సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** నాయుడుపేట పట్టణంలోని ఎన్ఎస్ఆర్ కాలనీలో ఉన్న రైల్వే గేటు సమస్యపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. కాలనీ వాసుల వినతుల నేపథ్యంలో తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దిల గురుమూర్తి జోక్యం చేసుకోవడంతో జిల్లా స్థాయిలో చర్యలు ప్రారంభమయ్యాయి. ఎంపీ సూచనల మేరకు తిరుపతి జిల్లా కలెక్టర్ వేంకటేశ్వర్లు రైల్వే గేటు ప్రాంతాన్ని పరిశీలించనున్నట్లు సమాచారం. ఎన్ఎస్ఆర్ కాలనీ వాసులు ఇటీవల ఎంపీ మద్దిల గురుమూర్తిని కలుసుకుని రైల్వే గేటు మూసివేతల వల్ల రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర సేవలకు తీవ్ర అవరోధాలు ఏర్పడుతున్నాయని వారు పేర్కొన్నారు. సమస్యపై స్పందించిన ఎంపీ మద్దిల గురుమూర్తి జిల్లా కలెక్టర్‌తో చర్చించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిసింది. అనుగుణంగా కలెక్టర్ రేపు ఎన్ఎస్ఆర్ కాలనీ రైల్వే గేటును సందర్శించి పరిస్థితిని సమీక్షించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ పరిణామంతో కాలనీ వాసుల్లో సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్న ఆశాభావం వ్యక్తమవుతోంది.

# వైకుంఠ ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం



**నాయుడుపేట- సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** నాయుడుపేట పట్టణంలోని చంద్రబాబు నాయుడు నగర్‌లో వెలసి ఉన్న శ్రీదేవి-భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కామిరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో స్వామివారిని విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పూజారులు స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కామిరెడ్డి రాజారెడ్డి, టీడీపీ నాయకులు నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మైలారి రాజశేఖర్, జలంధర్, కౌన్సిలర్ పి. చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం...

## - పారిశుధ్య పనులు చేస్తున్న చిన్నారులు



**రాయదుర్గం - సూర్య వాస్తవం, డిసెంబర్ 30 :** రాయదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో ఈరోజు సాయంత్రం 4:45 చెత్తా చెదారం తొలగించేందుకు మున్సిపాలిటీ పారిశుద్ధ విభాగం అధికారులు నిర్లక్ష్యంతో పారిశుధ్యం లోపించింది. దీంతో స్థానిక విద్యార్థులు పారిశుధ్య పనులు చేపట్టారు. గత కొన్ని రోజులుగా పేర్కొన చెత్తాచెదారంతో దుర్వాసన వెదజాలుతున్న నేపథ్యంలో విద్యార్థులు మున్సిపల్ సానిటరీ విభాగంలో పనిచేస్తున్న సెక్రెటరీ రాముడు మేస్త్రి రంగప్ప 19 వార్డులో వీధిలో పేరు కుపోయిన చెత్తాచెదారని తొలగించడంలో నిర్లక్ష్యం వహించడమే కాక, పురపాలక సంఘం వ్యక్త పదార్థాలు తొలగించే పరిశుద్ధపు బండ్లను నిర్లక్ష్యంగా వదిలేశారు దీంతో స్థానిక విద్యార్థులే పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని సంబంధిత మున్సిపాలిటీ అధికారులకు తెలిసిన పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. నిర్లక్ష్యపు ధోరణి అవలంబిస్తున్న మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ విభాగం అధికారులు తమ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



# అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండండి


## - పులివెందుల డిఎస్పి మురళి నాయక్



**పులివెందుల- సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** ప్రజలు అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండి స్నేహపూర్వక వాతావరణంలో జీవితం గడపాలని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం పులి వెందుల రూరల్ లింగాల మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబకపల్లి ఫ్యాక్షన్ గ్రామాన్ని పులివెందుల డిఎస్పి మురళి నాయక్, రూరల్ సిఐ రమణ, లింగాల ఎస్సై ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి, ఎటువంటి నేరాలు మరియు క్రిమినల్ కేసుల్లో చిక్కుకోవద్దని, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రవాణా శాఖ సూచించిన రహదారి భద్రత నిబంధనలను పాటించి ప్రయాణాన్ని సుఖమయం చేసు కోవాలని, గ్రామంలో స్నేహపూర్వక వాతావరణంలో జీవనం సాగించి ఘర్షణ పరిస్థితులకు దూరంగా ఉండి, కుటుంబ విలువలను, బాధ్యతలను భావితరాలకు తెలియజేయాలంటూ పలు అంశాలపై ప్రజలను చైతన్య పరుస్తూ లింగాల పికెట్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరాహమూర్తి అలంకరణలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వరుడి అభయం





**రాయదుర్గం - సూర్య వాస్తవం, డిసెంబర్ 30 :** రాయదుర్గం పట్టణంలో కోటలో వెలసిన ప్రసిద్ధ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి దర్శనానికి భక్తులు ఆలయానికి పోటెత్తారు.మంగళవారం ఉదయాన్నే సూర్యప్రభ వాహనోత్సవంపై స్వామి ఉత్సవ మూర్తిని ఆలయం నుండి వినాయక కూడలి వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయానికి చేరుకొని స్వామి ఉత్సవమూర్తిని ఉత్తర ద్వారంలో కొలువు తీర్చి భక్తులకు దర్శనానికి అనుమ తించారు. వరాహమూర్తి అలంకరణలో ప్రసన్న వెంకట రమణుడు భక్తులకు అభయమిచ్చాడు. ముక్కోటి ఏకాదశి రోజు స్వామివారిని దర్శిస్తే సకల శుభాలు కలుగుతాయని పురోహితుల సూచిస్తున్నారు. గోవింద నామస్మరణతో ఆలయ పరిసర ప్రాంతాలు మారుమోగాయి.





# ఘనంగా ఎస్ఎఫ్ఐ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## - ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు వల్లి జస్వంత్

**రాయదుర్గం - సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** విద్యార్థి ఉద్య మాల వేగుచుక్క భారత విద్యార్థి ఫెడరేషన్ 56 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణ అధ్యక్షుడు వల్లి జస్వంత్ ఆధ్వర్యం లో రాయదుర్గం పట్టణంలో ఎస్సీ బాలుర వసతి గృహం నందు మంగళవారం ఘనంగా జరిగాయి. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు వల్లి జస్వంత్ ల ఎస్ఎఫ్ఐ జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వలి జస్వంత్ మాట్లాడుతూ 56 ఏళ్లలో విద్యార్థి సమస్యల మీద అనుక్షణం పోరాటాలు ఎస్ఎఫ్ఐ చేస్తోందని తెలిపారు. విద్యార్థి ఉద్యమ పోరాటాలలో అనేకమంది ఎస్ఎఫ్ఐ నాయకులు అసువులు బాసారని తెలిపారు. భారత రాజ్యాంగ విలువల ప్రకారం ప్రతి ఒక్కరికి విద్య అందే వరకు ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ప్రస్తుతం దేశంలో విద్య కాశాయికరణ, ప్రైవేటీకరణ జరుగుతోందని కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం విద్యా విధానాన్ని భ్రస్టు పట్టిస్తున్నాయని మండిపడ్డారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ఒక్కరికి ఉచితంగా విద్య అందించాల్సిన ప్రభుత్వాలు కార్పొరేటీకరణ ముసుగులో కార్పొరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా పర్మిషన్లు ఇచ్చి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నాయన్నా పట్టించు కోవడం లేదని విమర్శించారు. ఇది చాలదన్నట్టు అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొని విద్యని వ్యాపారకేంద్రా లుగా మలుచుతున్నారని మండిపడ్డారు ప్రభుత్వ విద్యా సంస్థల ను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల సంక్షేమం ప్రభుత్వాలకు పట్టడంలేదన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ఒక్కరికి విద్య, నాణ్యమైన భోజన సదుపాయం కల్పించేంతవరకు ఎస్ఎఫ్ఐ అమరవీరుల స్ఫూర్తితో భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఐ నాయకులు, జస్వంత్, గౌతమ్ ఈరేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు....

# మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం దంపతులకు ఘన సన్మానం

**నాయుడుపేట - సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, అమృత సరళ దంపతులను తెలుగు దేశం పార్టీకి చెందిన తెలుగు మహిళా నాయకులు ఘనంగా సన్మానించారు. నాయుడుపేట పట్టణంలోని శ్రీకాళహస్తి బైపాస్ రోడ్డులో నూతనంగా నిర్మించిన 'శ్రీనివాస గెస్ట్ ఇన్' ప్రారంభోత్సవం సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు చెందేటి సుజాత, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుపాకుల కన్నెమ్మతో పాటు తెలుగు మహిళా నాయకులు సుజాత, రేవతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాజీ ఎంపీ దంపతులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. ప్రాంత అభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి, ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నందుకు నాయకులు ప్రశంసలు వ్యక్తం చేశారు.



# చేతనైతే అభివృద్ధి చేయండి...

- వందల సంవత్సరాలుగా ఉన్న సాగునీటి కాలువలు ధ్వంసం చేయడమా అభివృద్ధి పనులు?
- అభివృద్ధి అంటూ పనులను చెడగొట్టొద్దండి
- టిడిపి పార్టీకి హితావు పలికిన.. కాంగ్రెస్ ఇన్‌చార్జ్ గౌని ప్రతాపరెడ్డి



**రాయదుర్గం - సూర్య వాస్తవం, డిసెంబర్ 30 :** చేతనైతే నియోజకవర్గంలో అభివృద్ధి చేయాలంటూ, వందల సంవత్సరాల ఉన్న సాగునీటి కాలువలు ధ్వంసం చేసి అభివృద్ధి అంటూ చెడగొట్టడం దుర్మార్గపు చర్యని రాయదుర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ గౌరీ ప్రతాపరెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా గౌని ప్రతాపరెడ్డి మాట్లాడుతూ... పేప్రాల గ్రామం పెద్ద చెరువు ఆయకాటుదారులైన రైతుల సంజీవిని అయిన గ్రామంలో పెద్ద చెరువు కింద దాదాపు 550 ఎకరాయకట్టు కలదు. క్రీస్తు శకం పూర్వకాలం శ్రీకృష్ణదేవరాయల రాజుల కాలం నుండి ఈ చెరువు నిర్మించబడినదని, చెరువుకు ఆయకట్టు వెళ్లడానికి ఒక తూము ఏర్పాటు చేయడం జరిగిందన్నారు తూముకు దాదాపుగా 13 చిన్న పిల్లల కాలువలు ఉన్నాయని వర్షా కాలము, వర్షం పడి చెరువుల నిండిన తర్వాత కొన్ని వందల సంవత్సరాల నుండి పంటల సాగులు రైతులు చేస్తున్నారని, మొన్నటి రోజున 28 12 2025న చిత్రాలకు గ్రామానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ నాయకులు 13 పిల్ల కాలు వలను జెసిపి తో పూర్తిగా పూడ్చివేశారని వర్షం పడి చెరువు నిండిన, ఈ 13 పిల్ల కాలువలు రైతులకు వచ్చే నీరు పూర్తిగా రాకుండా చేశారని టిడిపి నాయకులు పై గౌని ప్రతాప్ రెడ్డి మండిపడ్డారు . సంబంధిత అధికారి మైనారి ఇరిగేషన్ డి ఈ గీతా లక్ష్మిని అధికారికంగా ఎలాంటి సూచనలు లేకుండా టిడిపి నాయకులు పిల్ల కాలువలు ధ్వంసం చేయడం ఎంతవరకు సమంజసం అని ఆమె రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓట్లేసి ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు సర్పంచుకు , ప్రస్తుత ఎంపీటీసీ తెలియకుండా బఫర్ జూన్ ఎలా నేలను చదివిన చేసి స్కూలు కడతామని ఏర్పాట్లు చేస్తున్నారో తెలపాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉపయోగపడే 13 పిల్ల కాలువను ఉద్వేశపూరంగా డామేజ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మైనర్ ఇరిగేషన్ డి ఈ ని కాంగ్రెస్ ఇంచార్జ్ డిమాండ్ చేశామన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి చేయకుండా కూటమి ప్రభుత్వం రైతులకు ఉపయోగపడే పనులను నాశనం చేస్తున్నారని, రైతులను రోడ్లపై వదిలి కనీస మద్దతు ధర కూడా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కూడా రైతులు అందడం లేదని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. రైతులకు నష్టం కలిగిస్తే భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమించాల్సి వస్తుందని, ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. వేపరాల్ గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడం రైతులకు నష్టం కలిగించడం చేపడితే చట్టపరమైన చర్యలను చేపట్టే విధంగా ప్రయత్నిస్తామని గౌనీ ప్రతాపరెడ్డి టిడిపి నాయకులను హెచ్చరించారు.

# రాజరాజేశ్వరి దేవాలయానికి పూర్వ వైభవం

- గతంలో ఆగిన అమ్మవారి పూజలు
- యధాతథంగా పూజలకు అవకాశం కల్పించిన విశ్వహిందూ పరిషత్..
- దేవస్థానం తలుపులు ఎవరు వేయకూడదు...
- అధ్యక్షులు సత్యనారాయణ





**రాయదుర్గం - సూర్య వాస్తవం, డిసెంబర్ 30 :** మండల పరిధిలోని బొమ్మక్కపల్లి గ్రామంలో శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం కొన్ని వివాదాల కారణంగా గత రెండు నెలలుగా నిత్య పూజను జరగకుండా నిలిపివేయడం జరిగింది. ఇదే విషయంపై ఆలయ భక్తాదులు ఆలయ కమిటీ సభ్యులు హిందువుల మనోభావాలు దెబ్బతీయడానికి కొంతమంది ప్రవర్తిస్తున్నారని విశ్వ హిందూ పరిషత్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయంపై విశ్వహిందూ పరిషత్ చొరవతో బొమ్మక్క పల్లి రాజరాజేశ్వరి దేవాలయం గుడి తలుపులు తీసి పూజ కైంకర్యాలను కల్పించి భక్తాదులకు యధాతథంగా అమ్మవారి దర్శనం విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి భక్తాదులకు యధాతథంగా అమ్మవారి దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ రాయదుర్గం అధ్యక్షులు మద్దిలేటి సత్యనారాయణ, మాట్లాడుతూ... హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా కొంతమంది స్వార్థం కోసం పవిత్రమైన అమ్మవారి ఆలయాన్ని పూజలు నోచుకోకున్నట్ల చేశారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో దేవి దర్శనం కోసం భక్తులు చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి వచ్చే ప్రజలు యధాతథంగా దేవి దర్శనం చేసుకోవడానికి అమ్మవారి ఆలయంలో ఎల్లప్పుడూ తలుపులు తీసి ఉంచాలని ఆలయ కమిటీ సభ్యులకు, ఆలయ పూజారి చంద్రశేఖర్ కు తెలియజేసినట్లు పట్టణ అధ్యక్షులు మద్దిలేటి సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.






# భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి వేడుకలు





**సింహాద్రిపురం - సూర్య వాస్తవం, డిసెంబర్ 30** సింహాద్రిపురం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళ వారం ముక్కోటి ఏకాదశి పూజలు వైభవంగా జరిగాయి. వేకువ జామున ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ప్రత్యేకపూజలు నిర్వ హించారు. సాయింత్రం స్వామి వారు పురవీధుల్లో రథంపై భక్తుల జేజేల మధ్య కలియ తిరిగారు రథం వెంబడిమేధా పాఠ శాల విద్యార్థులతో భారత నాట్యం కోలాట ప్రదర్శనలు ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గ్రామానికి చెందిన మహిళలచే కోలాట ప్రదర్శనలు ఆకర్షించాయి అలగే గోపాల స్వామి ఆలయం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఆంజనేయ స్వామిఆలయాలలో కూడా ముక్కోటి ఏకాదశి పూజలు ఘన సాగాయి. ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





**గుత్తిలో..** గుత్తి పట్టణంలోని ప్రసిద్ధ గుత్తి కోట లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల సందడి ఉత్సాహంగా కొనసాగింది. మంగళ వారం ఉదయం నాలుగు గంటల నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిట లాడింది. ఉదయం నుంచే వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనా నికి తరలి వచ్చారు. ముక్కోటి ఏకా దశి పవిత్రమైన రోజున వైకుంఠాని కి నేరుగా ప్రవేశం కల్పించే ఉత్తర ద్వా రం ద్వారా దర్శనం లభిస్తుందని భ క్తుల విశ్వాసం. హిందూ సంప్రదాయం ప్రకారం ఉత్తర ద్వారం గుండా దేవాలయ ప్రవేశం చేసి లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శిస్తే సకల పాపాలు తొలగి పుణ్యఫలం కలుగుతుందని భక్తులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఈ నమ్మ కంతోనే ఉదయం నాలుగు గంటల నుంచే గుత్తి కోటపై ఉన్న ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో ఆల యం చేరుకుని ప్రత్యేక పూజలు,చేసి స్వామి దర్శన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయంలోని ర్వాహకులు నిర్వహించిన ప్రత్యేక అలంకరణ ఆ ధ్యాత్మిక వాతావరణం భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తులకు ఎలాంటి అ సౌకర్యాలు కలగ కుండా దేవాలయ పరిసరాల్లో గుత్తి ఏఎస్ఐ రామాంజినేయులు,కానిస్టేబుల్ మారుతి భద్ర తా ఏర్పాట్లు పర్యవేక్షించారు. అ వాంఛనీయ సంఘటనలు జర గకుం డా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా గుత్తి కోట లక్ష్మీ నర సిం హస్వామి ఆలయం భక్తిశ్రద్ధలతో మా ర్మోగి,ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరిం చుకుంది. స్వామి దర్శనమనం తరం భోజనాలు చేయడం జరిగింది.

# కోటపైకి రహదారి నిర్మించాలి



**గుత్తి -సూర్య వాస్తవం, డిసెంబర్ 30:** గుత్తి మండలం గుత్తి కోటకు రహదా రి రోప్వే ఏర్పాటు చెయ్యాలని గుత్తి కోట సరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి వై రాజశేఖర్ రెడ్డి సంరక్షణ సమితి ఆధ్వర్యంలో కొత్తపేట వద్ద నిర్వ హించిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి వై రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. కొత్త పేట నుండి కోట పైకి రహ దారి నిర్మిస్తే జాతీయ రహదారుల నుండి నేరుగా కోటపైకి వాహనాలు పోతాయని తద్వారా కోటకు పర్యాటకులు పెరుగుతారు అని, టూరి జం కూడా అబివృద్ధి చెందుతుంది అన్నారు. కోటపైకి కనీస వసతులైన నీళ్లు కరెంట్ ఏర్పాటు చేయాలన్నారు. అతి పురాతనమైన కట్టడాలను పున ర్నిర్మాణంచేయాలన్నారు. వాటి చరి త్రను వివరిస్తూ బోర్డులు ఏర్పాటు చే యాలన్నారు. కోటపైన పురాతన దే వాలయాలు ధ్వంసం అయ్యాయని వాటిని పునర్నిర్మాణం చేయాలని ప్ర భుత్వం కుసూచించారు. కోటవద్ద హ రిత హెూటల్ పార్కులు ఏర్పాటు చే యాలన్నారు. కలెక్టర్ సందర్శించి రోడ్ వేస్తామని చెప్పారు. వెంటనే నిధులు కేటాయించి ప్రభుత్వం పనులు చేప ట్టి ఎన్నికల్లో ఇచ్చిన హామీ నిలబెట్టు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి కోట సరక్షణ సమితి ఉపాధ్యక్షుడు కాశీరావు, కన్వీనర్ కోటేశ్వరరావు సభ్యులు, సతీష్, విజయ్, నికిల్, సుధాకర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# నూతన విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహశీల్దార్ బాబురావు



**గాండ్లపెంట - సూర్య వాస్తవం, డిసెంబర్ 30 :** మండలం లోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం నూతన విశాలాంధ్ర క్యాలెండర్‌ను తహసిల్దార్ బాబురావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశా లాంధ్ర క్యాలెండర్ ద్వారా తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, ముఖ్యమైన తిథులు ప్రజలకు మరింత చేరువవుతాయన్నారు. ఇటువంటి క్యాలెండర్లు ప్రతి ఇంట్లో ఉండటం వల్ల మన సంస్కృతిని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీ రాముల నాయుడు, ఆర్ఐ జాఫర్ వలి, వెంకటరమణ నాయక్, వీఆర్వోలు చంద్రశేఖర్, రమణ, కంప్యూటర్ ఆపరేటర్ రాజేంద్ర, మోహన, వెంకటేష్ నాయక్, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# చిల్లర చేష్టలు చేస్తే తాట తీస్తాం

- డోన్ డీఎస్పీ శ్రీనివాస్
- ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి..




**డోన్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 30 :** డోన్ పట్టణంతో పాటు డోన్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా, జరుపుకోవాలని డోన్ డీఎస్పీ శ్రీనివాస్ ప్రజలకు, ముఖ్యంగా యువతకు విజ్ఞప్తి చేశారు. న్యూ ఇయర్ పేరుతో రోడ్లపై డ్యాన్సులు చేయడం, మద్యం సేవించి అల్లర్లు సృష్టించడం, వీధుల్లో కేకులు కట్ చేయడం, డీజేలు ఏర్పాటు చేసి శబ్దకాలుష్యం కలిగించడం వంటి చిల్లర చేష్టలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. డిసెంబర్ 31 రాత్రి నుంచి జనవరి 1 వరకు పట్టణంలోని ప్రధాన కూడళ్లతో పాటు కీలక ప్రాంతాల్లో పికెట్లు ఏర్పాటు చేసి ప్రత్యేక పోలీసు బలగాలతో గట్టి నిఘా, విస్తృత పెట్రోలింగ్ చేపడతామని తెలిపారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, సైలెన్సర్ తీసి వాహనాలు నడిపినా, రాష్ డ్రైవింగ్ చేసినా సంబంధిత వాహనాలను వెంటనే సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, వాటి సేవనంలో పట్టుబడితే కఠిన చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పోలీసు ఆంక్షలను ఉల్లంఘించి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ శ్రీనివాస్ తెలిపారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )